


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 111 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 31-05-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## జూన్ 4న వెన్నుపోటు దినం.. విజయవంతం చేయండి



- జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి
- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్
- ఎన్నికల హామీలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నిరసన కార్యక్రమమని వెల్లడి మిగతా 2లో

## ఎప్పుడైనా అలసట అనిపిస్తే
# ఈ పని చేయండి

రోజూ అరగంట ప్రాణాయామంతో రక్త ప్రసరణ మెరుగుపడుతుందన్న చంద్రబాబు

అలసట అనిపించినప్పుడు 5 నిమిషాల ధ్యానం చేస్తే గొప్ప ఉపశమనం కలుగుతుందని సూచన

ప్రధాని మోదీ ప్రపంచానికి యోగాను అందించారని కొనియాడిన సీఎం

చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన వర్ల రామయ్య

పోలవరం గురించి మాట్లాడిన చంద్రబాబు

తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మిస్తే తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదని వెల్లడి

ప్రతిరోజూ అరగంట పాటు ప్రాణాయామం చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

ఎప్పుడైనా అలసటగా అనిపించినప్పుడు కేవలం ఐదు నిమిషాల పాటు కళ్లు మూసుకుని ధ్యానం చేస్తే గొప్ప ఉపశమనం లభిస్తుందని తెలిపారు.

ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఒక అద్భుతమైన మార్గమని ఆయన పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని, ఇప్పుడు విదేశాల్లో కూడా అనేకమంది యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకున్నారని చంద్రబాబు ప్రశంసించారు.

రాబోయే మహానాడుకు హాజరయ్యేవారంతా యోగా నేర్చుకోవాలని, అలాగే జూన్ 21న విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

ఏపీ, తెలంగాణ రెండు నాకు సమానమే...

బీఆర్ఎస్ అనవసరంగా విమర్శలు చేస్తోంది

టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక

శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

రాయలసీమ, ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు

ప్రతిరోజూ అరగంట పాటు ప్రాణాయామం చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహానాడు వేదికగా ఆయన మాట్లాడుతూ,




## టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీ అడ్రస్ లేకుండా పోయింది



- టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీ అడ్రస్ లేకుండా పోయిందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.
- పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోందని తెలిపారు.
- 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో 164 సీట్లు గెలవడం ఆల్‌టైమ్ రికార్డ్ అని అభివర్ణించారు.

అమరావతి: టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీ అడ్రస్ లేకుండా పోయిందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోందని తెలిపారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో 164 సీట్లు గెలవడం మిగతా 2లో

## చెడు అంటే మూడో ప్రపంచ యుద్ధమే

పుతిన్ పై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వ్ దేవ్ ఖండించారు.



పుతిన్ పై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వ్ దేవ్ ఖండించారు. చెడు ఏదైనా జరుగుతుందంటే అది కేవలం మూడో ప్రపంచ యుద్ధమే అని తాను నమ్ముతున్నట్లు దిమిత్రి పేర్కొన్నారు. మిగతా 2లో

## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ

హమాస్ గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్ హతం

ఇజ్రాయెల్ సైన్యం దాడిలో మృతి చెందినట్లు ప్రధాని నెతన్యాహు వెల్లడి

మే 14న జరిగిన వైమానిక దాడిలోనే తీవ్ర గాయాలు



హమాస్ సాయుధ బృందానికి చెందిన గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్‌ను తమ సైన్యం హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బుధవారం ప్రకటించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన క్నెసెట్‌లో ప్రసంగిస్తూ మిగతా 2లో

## ఉద్యోగిగా నా సమయం ముగిసింది

అమెరికా ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖ అధిపతి బాధ్యతల నుంచి టెస్లా అధినేత, ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ వైదొలిగారు.



అమెరికా ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖ అధిపతి బాధ్యతల నుంచి టెస్లా అధినేత, ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ వైదొలిగారు. మిగతా 2లో

## విజనరీ లీడర్ మన చంద్రబాబు

'ఇది దేవుడి స్క్రిప్ట్ అంటే'..

నాడు పసుపు చొక్కా వేసుకున్నారని కేసులు పెట్టి బెదిరించిన నేపథ్యం నుంచి ఈ రోజు ధైర్యంగా పసుపు చొక్కా వేసుకుని, పసుపు టోపీ, జెండా పట్టుకొని కడప గడ్డపై కదం తొక్కిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

మండుటెండను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా పార్టీ శ్రేణులు తరలి వచ్చాయన్నారు.

"కడపలో మహానాడు నిర్వహిస్తున్నామంటే చాలా మంది ఆశ్చర్యపోయారు.



కడప: నాడు పసుపు చొక్కా వేసుకున్నారని కేసులు పెట్టి బెదిరించిన నేపథ్యం నుంచి ఈ రోజు ధైర్యంగా పసుపు చొక్కా వేసుకుని, పసుపు టోపీ, జెండా పట్టుకొని కడప గడ్డపై కదం తొక్కిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని మంత్రి వంగలపూడి అనిత అన్నారు.మహానాడు బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. మండుటెండను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాదిగా పార్టీ శ్రేణులు తరలి వచ్చాయన్నారు."కడపలో మహానాడు నిర్వహిస్తున్నామంటే చాలా మంది ఆశ్చర్యపోయారు. మిగతా 2లో

## పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం



- తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం
- పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం
- సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా ప్రధాని ప్రసంగం

పహల్గామ్ ఉగ్రదాడిని మానవత్వంపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ దాడిలో తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి మిగతా 2లో

## మెడికల్ కాలేజీల ద్వారా ఆరోగ్య సేవలను
# జగన్ విస్తృత పరిచారు.

ప్రజల్ని పట్టి పీడిస్తున్న చంద్రబాబు

చంద్రబాబు ఆర్థిక అభివృద్ధి పేరుతో తన వారికి మేలు చేస్తున్నారని విడదల రజని

పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని చంద్రబాబు పట్టించుకోవడం లేదని విమర్శ

వైఎస్ జగన్ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారని ఫైర్

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఆర్థిక అభివృద్ధి పేరుతో కేవలం ఆయన అనుయాయులకే ప్రయోజనం చేకూరుతోందని, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని మాజీ మంత్రి విడదల రజని తీవ్రస్థాయిలో విమర్శించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఆర్థిక అభివృద్ధి పేరుతో కేవలం ఆయన అనుయాయులకే ప్రయోజనం చేకూరుతోందని, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని మాజీ మంత్రి విడదల రజని తీవ్రస్థాయిలో విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా 2లో

## రహదారులు, రవాణాతోనే అభివృద్ధి




- మారుమూల గ్రామాలు, పల్లెలు అభివృద్ధి చెందాలంటే రహదారులు, రవాణా సౌకర్యాల తోటే సాధ్యపడుతుందని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు, వయోవృద్ధుల శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత కొత్తగూడెం నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద 6.50 కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.

## సొంత పార్టీ వాళ్లే ఎంపీగా ఓడించారు... నాకు
# కేసీఆర్ మాత్రమే నాయకుడు

సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేయిస్తున్నారని విమర్శ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంత పార్టీ నేతల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

"కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే కూడా నాయకులెవరూ స్పందించకపోతే ఎలా?" అని ఆమె ప్రశ్నించారు.

పార్టీలో కొందరు కోవర్టులు ఉన్నారని, వారు తనకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు

"నా మీద పడి ఏడిస్తే ఎలా?" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు.

తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని, దాన్ని అరికట్టమని కోరితే, పెయిడ్ సోషల్ మీడియా ద్వారా తనపైనే విమర్శలు చేయిస్తున్నారని కవిత మండిపడ్డారు.

పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూనే, తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌పై పూర్తి విధేయతను ప్రకటించారు.

కేసీఆర్‌కు నోటీసులిచ్చినా నేతలు స్పందించలేదని ఆవేదన

పార్టీలో కోవర్టులున్నారని, తన ఫీడ్‌బ్యాక్ లీక్ చేశారని ఆరోపణ

"కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే కూడా నాయకులెవరూ స్పందించకపోతే ఎలా?"



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంత పార్టీ నేతల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూనే, తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌పై పూర్తి విధేయతను ప్రకటించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, తనకు ఎదురైన అనుభవాలపై ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మిగతా 2లో

## సీఎం రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలి



- మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించాలి
- ఎన్‌డీఎస్‌ఏ నివేదిక అశాస్త్రీయం
- దీనిపై ఎల్‌అండ్‌టీ ప్రకటన కాంగ్రెస్, బీజేపీకి చెంపపెట్టు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మిగతా 2లో

## చెడు అంటే మూడో ప్రపంచ యుద్ధమే

ఈ విషయాన్ని ట్రంప్ అర్థం చేసుకుంటారని భావిస్తున్నట్లు తెలిపారు. పుతిన్‌పై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిప్పుతో ఆడుకుంటున్నారని, తాను అధ్యక్షుడి స్థానంలో లేకుంటే రష్యాకు చాలా చెడు జరిగి ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వీటిపైనా దిమిత్ర మెద్వ్ దేవ్ స్పందించారు.రష్యా–ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు సంబంధించి చర్చలు జరుగుతున్నప్పటికీ మాస్కో కీవ్‌పై భారీ వైమానిక దాడులకు పాల్పడుతోంది. కేవలం మూడు రోజుల్లోనే రష్యా తమ దేశంపై 900లకు పైగా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ దాడులను చూస్తుంటే పుతిన్‌కు యుద్ధాన్ని ఆపే ఉద్దేశం ఉన్నట్లు లేదని అన్నారు. కీవ్‌పై మరిన్ని క్షిపణులు ప్రయోగించడానికి మాస్కో సన్నద్ధం అవుతున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయని వాపోయారు. ఇకనైనా దాడులకు పాల్పడకుండా రష్యాను కట్టడి చేసేందుకు అమెరికా, యూరప్‌లు ఆ దేశంపై కఠిన ఆంక్షలు విధించాలని కోరారు. దీంతో, పుతిన్ పై ట్రంప్ విమర్శలు చేశారు. పుతిన్ నిప్పుతో ఆడుకుంటున్నారు. ఇలాగే చేస్తే రష్యా తీవ్ర చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని మాస్కోను హెచ్చరించారు.

## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ

ఆయన ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. "మేము ముహమ్మద్ సిన్వార్‌ను మట్టుబెట్టాం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ నెల మే 14న ఇజ్రాయెల్ జరిపిన ఒక భారీ వైమానిక దాడిలో ముహమ్మద్ సిన్వార్ తీవ్రంగా గాయపడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఆ దాడిలో అతను మరణించాడా లేదా అనే విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెంటనే ధృవీకరించలేకపోయాయి. ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ హాస్పిటల్ కింద హమాస్ ఉపయోగించుకుంటున్న ఒక భూగర్భ కమాండ్ సెంటర్‌పై మే 14న ఇజ్రాయెల్ దళాలు కచ్చితమైన డ్రోన్ దాడి జరిపాయి. ఈ దాడిలోనే ముహమ్మద్ సిన్వార్ గాయపడినట్లు తెలిసింది.ముహమ్మద్ సిన్వార్, గాజాలో మిగిలి ఉన్న హమాస్ అగ్రశ్రేణి కమాండర్లలో ఒకరిగా భావిస్తున్నారు. ఇతను గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్ సైన్యంతో జరిగిన ఘర్షణలో మరణించిన హమాస్ మాజీ చీఫ్ యాహ్యా సిన్వార్ సోదరుడు.యూరోపియన్ హాస్పిటల్ కింద ఉన్న సొరంగం ద్వారా హమాస్ స్థావరానికి దారితీస్తున్న దృశ్యాలతో కూడిన ఒక వీడియోను కూడా ఇజ్రాయెల్ సైన్యం గతంలో విడుదల చేసింది. ఈ రహస్య స్థావరం నుంచే హమాస్ కార్యకలాపాలు నిర్వహిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది.

## ఉద్యోగిగా నా సమయం ముగిసింది

ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వైదొలుగుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈమేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. అమెరికా ప్రభుత్వంలో ప్రత్యేక గవర్నమెంట్ ఉద్యోగిగా తన సమయం ముగిసిందని పేర్కొన్నారు. ప్రభుత్వంలో వృథా ఖర్చులు తగ్గించేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. డోజ్ మిషన్ భవిష్యత్తులో మరింత బలపడుతుందని ఆకాంక్షించారు.ఇక, ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఓ బిల్లుని తొలిసారి వ్యతిరేకించారు. ఈ బిల్లుకు అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల నిరాశ చెందానని అన్నారు. ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు అది గండి కొడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి డోజ్ తీసుకున్న చర్యలు ఈ నిర్ణయంతో వృథా అవుతాయని ఆయన నిరాశ వ్యక్తంచేశారు. ఆ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే.. డోన్ నుంచి వైదొలుగుతున్నట్లు మస్క్ ప్రకటించడం గమనార్హం. మరోవైపు, కాగా.. అమెరికా చట్టాల ప్రకారం ఏ వ్యక్తికీ వరుసగా 130 రోజులకు మించి ఈ హోదాను ఇవ్వకూడదు. ఈ లెక్కల ప్రకారం మే 30తో మస్క్ గడువు పూర్తికానుంది. దీని ప్రకారమే మస్క్ తన బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అయితే, మస్క్ వైదొలిగినప్పటికీ డోజ్ తన పనిని కొనసాగిస్తోందని ట్రంప్ గతంలోనే తెలిపారు. క్యాబినెట్ సెక్రటరీలు దీని బాధ్యతలు నిర్వహిస్తారని వెల్లడించారు.

## జూన్ 4న వెన్నుపోటు దినం..విజయవంతం చేయండి

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ (తెదేపా) అధినేత చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతోంది. 2024 జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడగా, జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చలేదని వైకాపా ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల ఫలితాలు వెలువడిన జూన్ 4వ తేదీని 'వెన్నుపోటు దినం'గా నిర్వహించాలని వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారని ఆ పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.వైకాపా రీజనల్ కోఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు ఇతర ముఖ్య నేతలతో బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. ఈ ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. ప్రజల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు జూన్ 4న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సజ్జల కోరారు.ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్లకు, నియోజకవర్గ స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించాలని సజ్జల సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలను కూడా భాగస్వామ్యం చేసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వైకాపా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

## టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీ అడ్రస్ లేకుండా పోయింది

ఆల్‌టైమ్ రికార్డ్ అని అభివర్ణించారు. కడపలో జరుగుతున్న మహానాడు వేదిక నుంచి లోకేష్ ప్రసంగించారు. టీడీపీ కార్యకర్తల పోరాటంతోనే ఈ విజయం దక్కిందని కొనియాడారు. జెండా పీకేస్తామన్నవాళ్లు అడ్రస్ లేకుండా పోయారని మంత్రి నారా లోకేష్ విమర్శించారు.వై నాట్ 175 అన్నవారికి ప్రతిపక్ష హోదా కూడా రాలేదని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. సీబీఎన్ అంటే.. అభివృద్ధి, సంక్షేమం, మనందరి ధైర్యమని ఉద్ఘాటించారు. సీబీఎన్ అంటే.. పేదల చిరునవ్వు అని తెలిపారు. గతంలో ప్రశ్నిస్తే కేసులు.. పోరాడితే అరెస్టులు ఉండేవని చెప్పారు. తనపైనా 23 కేసులు పెట్టారు.. అయినా వెనక్కు తగ్గేదేలేదని అన్నారు. వైసీపీ హయాంలో జే బ్రాండ్ మద్యంతో 30 వేలమందిని చంపేశారని మండిపడ్డారు. నకిలీ మద్యంతో వేలకోట్లు లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే కూటమి ఏర్పడిందని అన్నారు. అందరం జెండా, ఎజెండా పక్కన పెట్టి పనిచేశామని గుర్తుచేశారు. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటూ సాగుతున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

టీడీపీలో కార్యకర్తే అధినేత..

'రానున్న జూన్‌లో డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి టీచర్ల నియామకం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. టీడీపీలో కార్యకర్తే అధినేత. కోటిమందికి పైగా సభ్యత్వం పసుపు జెండా పవర్. కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాం. పనిచేసే ప్రతి కార్యకర్తను ప్రోత్సహిస్తాం. ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అభివృద్ధి వికేంద్రీకరణ మన ఎజెండా. కూటమి ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. ప్రజలను జగన్ ఏనాడైనా కలిశారా. సామాన్యులకు ఇప్పటికీ తాడేపల్లి తలుపులు తెరుచుకోవు. 151 సీట్ల నుంచి 11కి ఎందుకు పడిపోయారో ఆలోచించుకోవాలి. అధికారంలో ఉన్నామన్న అహంకారం ఎప్పుడూ ఉండకూడదు..

## పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం

'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను తిప్పికొట్టారని, పాక్ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశామని గుర్తు చేశారు.సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. వాస్తవానికి ఆయన సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ పర్యటన రద్దయింది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

## రహదారులు, రవాణాతోనే అభివృద్ధి

మారుమూల గ్రామాలు, పల్లెలు అభివృద్ధి చెందాలంటే రహదారులు, రవాణా సౌకర్యాల తోటే సాధ్యపడుతుందని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు, వయోవృద్ధుల శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత కొత్తగూడెం నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద 6.50 కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ వంటి మహానగరాలు, కొత్తగూడెం వంటి పట్టణాలు అభివృద్ధి చెందాయి అంటే కేవలం రహదారులు రవాణా వ్యవస్థ వల్లనే అని, అందువల్లనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో మారుమూల ప్రాంతాలకు రహదారులు వేసేందుకు ప్రణాళికలు చేపడుతున్నారని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐటీడీఏ ద్వారా కూడా నిధులు మంజూరు చేయించి ప్రతి గ్రామానికి రోడ్డు వేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పిందని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అంగన్వాడి టీచర్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఒక నెల రోజులు సెలవు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందన్నారు. సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ క్రింద ఇప్పటికే నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు బ్రిడ్జిల, రహదారుల నిర్మాణాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మంత్రి సీతక్కకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎప్పుడైనా అలసట అనిపిస్తే ఈ పని చేయండి

ఎప్పుడైనా అలసటగా అనిపించినప్పుడు "కేవలం ఐదు నిమిషాల పాటు కళ్లు మూసుకుని ధ్యానం చేస్తే గొప్ప ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఒక అద్భుతమైన మార్గమని ఆయన పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని, ఇప్పుడు విదేశాల్లో కూడా అనేకమంది యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకున్నారని చంద్రబాబు ప్రశంసించారు. రాబోయే మహానాడుకు హాజరయ్యేవారంతా యోగా నేర్చుకోవాలని, అలాగే జూన్ 21న విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. వేదికపై ఉన్న నాయకులకు యోగా మరింత అవసరమని, ఎందుకంటే వారు అనేక అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుందని చమత్కరించారు.జూన్ 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు రెండు కోట్ల మంది ప్రజలు యోగా చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌లో ఒకేచోట ఐదు లక్షల మంది యోగా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యాసంస్థల్లో కూడా ప్రతిరోజూ ఒక గంట పాటు యోగా సాధన చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షకులను, మాస్టర్ ట్రైనర్లను కూడా సిద్ధం చేస్తున్నామని వివరించారు. "యోగాంధ్ర నిర్మాణానికి మీరంతా సిద్ధంగా ఉన్నారా?" అని సభికులను ప్రశ్నించిన చంద్రబాబు, జూన్ 21న జరిగే యోగా కార్యక్రమం ప్రపంచమంతా ఆశ్చర్యపోయేలా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు రెండో రోజున ఈ ఎన్నిక జరిగింది. పార్టీ ఎన్నికల అధికారి వర్ల రామయ్య ఈ మేరకు ప్రకటన చేశారు. మహానాడు వేదికగా, టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి, ప్రజ సంక్షేమమే తన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. తన అంతిమ లక్ష్యం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నడిపించడమేనని పునరుద్ఘాటించారు .బహుళార్థసాధక పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. సముద్రంలోకి వృధాగా పోయే నీటిని సద్వినియోగం చేసుకుంటే తెలంగాణకు కూడా ప్రయోజనం చేకూరుతుందని, దీనిపై బీఆర్ఎస్ అనవసర విమర్శలు చేస్తోందని అన్నారు. గోదావరిపై తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మిస్తే తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు.పోలవరం నుంచి కృష్ణా నదికి, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, ఆపై బనకచర్లకు నీటిని తరలించే బృహత్తర ప్రణాళికను వివరించారు. "పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుంది. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం ద్వారా తెలుగు నేలకు జలహారతి ఇచ్చి, ఈ ప్రాంత రుణం తీర్చుకుంటాం" అని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండవ రోజున మరోసారి ఈ పదవికి ఎంపికయ్యారు. పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య, చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.

కార్యకర్తలే పార్టీకి బలం, బలగం

ముందుగా, తనను ఏకగ్రీవంగా ఎన్నుకుని గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగం" అని ఆయన ఉద్ఘాటించారు. కడప మహానాడు విజయవంతం కావడం పట్ల, ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మహానాడులో ఆరు తీర్మానాలు, అర్థవంతమైన చర్చల ద్వారా రాబోయే 40 ఏళ్లకు ప్రణాళికలు రచించుకున్నామని, ప్రపంచపటంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రకృతి కూడా సహకరించిందని పేర్కొన్నారు.హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి, సైబరాబాద్‌ను సృష్టించింది టీడీపీయేనని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని చంద్రబాబు అన్నారు. 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి రైతుల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించామని, తన హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తామని చెబుతూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

శాంతిభద్రతల పరిరక్షణ–గంజాయిపై ఉక్కుపాదం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని, గంజాయి, డ్రగ్స్ వంటివి విచ్చలవిడిగా రాజ్యమేలాయని ఆరోపించారు. "వైసీపీ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఒక కుటీర పరిశ్రమగా మారింది. గత ప్రభుత్వ అధినేతే తన బాబాయ్‌ను హత్య చేయించి, ఆ నిందను నాపై మోపే ప్రయత్నం చేశారు," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు."శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా సరే, కఠినంగా శిక్షిస్తాం, చండశాసనుడిలా వ్యవహరిస్తా" అని హెచ్చరించారు. రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా మారనీయబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## సొంత పార్టీ వాళ్లే ఎంపీగా ఓడించారు... నాకు కేసీఆర్ మాత్రమే నాయకుడు

నా ఫీడ్‌బ్యాక్‌ను లీక్ చేశారు

పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే కూడా నాయకులెవరూ స్పందించకపోతే ఎలా?" అని ఆమె ప్రశ్నించారు. పార్టీలో కొందరు కోవర్టులు ఉన్నారని, వారు తనకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు. "నా మీద పడి ఏడిస్తే ఎలా?" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని, దాన్ని అరికట్టమని కోరితే, పెయిడ్ సోషల్ మీడియా ద్వారా తనపైనే విమర్శలు చేయిస్తున్నారని కవిత మండిపడ్డారు. "ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?" అని ఆమె నిలదీశారు.

కుట్రపూరితంగా నన్ను ఓడించారు

గతంలో జరిగిన కొన్ని కీలక పరిణామాలను కూడా కవిత ప్రస్తావించారు. లిక్కర్ కేసు వ్యవహారం తెరపైకి వచ్చినప్పుడు తాను పదవికి రాజీనామా చేస్తానని చెప్పగా, కేసీఆర్ వద్దని వారించారని తెలిపారు. అంతేకాకుండా, తాను ఎంపీగా పోటీ చేసిన సమయంలో పార్టీలోనే కొందరు కుట్రపూరితంగా తనను ఓడించారని సంచలన ఆరోపణ చేశారు. కేసీఆర్ నాయకత్వంపై తనకు పూర్తి నమ్మకం ఉందని కవిత స్పష్టం చేశారు. "కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు" అని ఆమె దృఢంగా ప్రకటించారు.

బీజేపీలో కలపాలని చూస్తున్నారు

బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలని కొంతమంది చూస్తున్నారని కవిత ఆరోపించారు. బీజేపీలో విలీనం చేయవద్దని తాను జైల్లో ఉన్నప్పుడే చెప్పానని ఆమె తెలిపారు. తన లేఖను ఎవరు బయటపెట్టారో చెప్పమంటే తనపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో ఉన్న కోవర్టులే తనను ఓడించారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఇంటి ఆడ బిడ్డపైనే పేయిడ్ వార్తలు రాయిస్తున్నారు. లేఖ ఎవరు బయటపెట్టారో చెప్పమంటే నాపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో కేటీఆర్‌ను టార్గెట్ చేసి విమర్శలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి.. కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా? అని ప్రశ్నించారు. తనది బీఆర్ఎస్ పార్టీనే. కొత్త పార్టీలు ఎందుకు?. ఉన్న పార్టీని, కేసీఆర్‌ను కాపాడుకుంటే సరిపోతుంది. లీక్ వీరులను బయట పెట్టండి అంటే గ్రీక్ వీరులు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత తాజాగా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. ఏది ఉన్నా నేను సూటిగానే మాట్లాడతాను. వెన్నుపోటు రాజకీయాలు చేయను. నేను కేసీఆర్ లాగే నేను ఏదైనా సూటిగానే మాట్లాడతాను. తిక్క తిక్కగానే ఉంటాను. పార్టీని నడిపించే సత్తా మీకు లేదు.. నాకు నీతులు చెబుతున్నారా?. వరంగల్ మీటింగ్ సక్సెస్ అయ్యిందని చెప్పుకుంటున్న వాళ్లను చూసి జనం నవ్వుకుంటున్నారు. ఏమైనా ఉంటే.. పార్టీ ఫోరమ్ లోపల మాట్లాడాలి అన్నారు. నేను బయటే మాట్లాడతాను. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ సోయితో పరిపాలన జరగట్లేదు అని అన్నారు. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదు.. ఏది ఉన్నా నేను ముక్కు సూటిగానే మాట్లాడతాను.

ట్వీట్లకే పరిమితం అయితే ఎలా?..

అంతర్గత విషయాలపై లేఖ రాస్తే ఎందుకు బయటపెట్టారు. నేను రాసిన లేఖను ఎవరు బయటపెట్టారు. బీఆర్ఎస్‌లో నాకు ఒకే నాయకుడు కేసీఆర్.. నాకు ఇంకెవరూ నాయకులు లేరు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని నేను అంగీరించను. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి.. కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా?. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన చేసే కార్యచరణ చేయనివ్వండి. నాది బీఆర్ఎస్ పార్టీనే. కొత్త పార్టీలు ఎందుకు?. ఉన్న పార్టీని, కేసీఆర్‌ను కాపాడుకుంటే సరిపోతుంది. నేను కాంగ్రెస్‌తో 2013లోనే మాట్లాడాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు మాట్లాడలేదు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని సెటైర్లు వేశారు. బీజేపీ వాళ్లు కట్టిన ఆసుపత్రి ఓపెనింగ్‌కి వెళ్ళిన వాళ్ళు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని అన్నారు.

నేను అసలే మంచి దాన్ని కాదు..

డబ్బులు ఇచ్చి నాపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారు. నన్ను అరెస్ట్ చేసే సమయంలో కేసీఆర్ వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా అని అడిగితే కేసీఆర్ వద్దని చెప్పినట్టు తెలిపారు. పార్టీ చేయలేని పనులను జాగృతి తరఫున నేను చేసి చూపించాను. కేసీఆర్ తప్పు ఇప్పుడు నన్ను విమర్శిస్తున్న వారు ఏం చేశారో చెప్పాలి. నేను ఎప్పుడూ పదవులు అడగలేదు.

# విజనరీ లీడర్ మన చంద్రబాబు

కడప తెలుగు దేశం కంచుకోట అని ఇప్పటికే ప్రజలు నిరూపించారు. కడపలో ఇప్పటి వరకు మహానాడు నిర్వహించలేదు. ఈసారి నిర్వహిద్దామని సీఎం చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ .. కంకణం కట్టుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా ఎవరైనా సీఎం అయితే వచ్చే ఐదేళ్ల గురించి, రాబోయే ఎలక్షన్ల గురించి ఆలోచిస్తారు. అలాంటి వారిని పొలిటికల్ లీడర్ అంటారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భవిష్యత్ గురించి 20 ఏళ్ల తర్వాత ఏం జరగబోతోందో ఆలోచించే వారిని విజనరీ లీడర్ అంటారు. ఆ విజనరీ లీడరే మన సీఎం చంద్రబాబు. 75 ఏళ్ల వయసు, 40 ఏళ్ల రాజకీయ అనుభవం.. ఈ రెండూ మేళవించుకొని 2047నాటికి ఆంధ్రపదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలని చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయి.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తప్పుదారి పట్టారు. అలాంటి యువతను మళ్లీ గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది" అని అనిత తెలిపారు.కడప జిల్లాలో టీడీపీ మహానాడు మూడో ఘనంగా జరుగుతుంది. నేటితో టీడీపీ మహానాడు ముగుస్తుండటంతో భారీ ఎత్తున టీడీపీ శ్రేణులు, అభిమానులు తరలి వచ్చారు.ఈ క్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కడప గడ్డపై ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కడప గడ్డ తెలుగు దేశం పార్టీ అడ్డా అని సీఎం చంద్రబాబు నిరూపించారని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు టీడీపీ మహానాడు వేదికగా హోం మంత్రి అనిత ప్రసంగించారు.రాబోయే 5 ఏళ్ల గురించి ఆలోచించే వారిని పొలిటికల్ లీడర్ అంటారు. 20 ఏళ్ల పాటు రాష్ట్రం అభివృద్ధి గురించి ఆలోచించేవాడిని విజనరీ లీడర్ అంటారు. ఆ విజనరీకి ఆరు అడుగుల నిలువెత్తు రూపమే సీఎం చంద్రబాబు అని ఆమె తెలిపారు. 75 ఏళ్ల వయసు 40 ఏళ్ల రాజకీయ అనుభవం చతురతతో 2047కి రాష్ట్రం ముందుండాలనే ఆశయంతో ఆయన కృషి చేస్తున్నారని హోం మంత్రి అనిత వెల్లడించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఉపాధి అవకాశాలు లేక యువత ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రౌడీ రాజకీయాలు చేస్తున్న సమయంలో.. ఒక బిడ్డ రోడ్డు పైకి వచ్చి.. తల్లిని అవమానించారు, తండ్రిని జైలుకు పంపించారు. అయిన అదరలేదు బెదరలేదని హోంమంత్రి అనిత గుర్తు చేశారు. ఈ తరుణంలో యువగళం పేరుతో నేను చేయగలనని 9 నెలల కాలంలో పార్టీకి పునరుత్తేజం తెచ్చి, కూటమిని అధికారంలోకి తీసుకు వచ్చిన నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.టీడీపీ మహానాడుకు ముందు వర్షం పడింది. దీంతో మహానాడు జరగదని వైసీపీ వాళ్ళు డ్యాన్సులు వేశారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ.. సీఎం చంద్రబాబు సంకల్పం ముందు అవన్నీ దిగదుడుపే అని ఆమె తేల్చి చెప్పారు. ప్రకృతి సహకరించి ఇప్పుడు ఇంత చల్లగా ఆశీర్వదించింది. 'ఇది దేవుడి స్క్రిప్ట్ అంటే' అని ఆమె వైసీపీకి కౌంటర్ ఇచ్చారు. గత ఐదేళ్లు అనేక కేసులు పెట్టారని హోం మంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం చంద్రబాబు రాయలసీమలో ఫ్యాక్షన్ ను ప్రారదోలి కత్తిపట్టిన చేతికే ఉపాధి చూపించారని తెలిపారు.రాయలసీమలో ప్రతి ఇంట్లో సీఎం చంద్రబాబు ఫొటో పెట్టుకోవాలి.. ఎందుకంటే నేడు రాయలసీమకు కియా, శ్రీ సిటీ, హీరో వంటి కంపెనీలు తెచ్చారు. నిన్న మహానాడులో లోకేష్ చేసిన 6 శాసనాలు 2047 కి ప్రధాన భూమిక పోషించబోతున్నాయి. ఇవే పునాదులు కాబోతున్నాయి. ఆరు శాసనాలను గ్రామ గ్రామాన వెళ్లి చెప్పే బాధ్యత మేం తీసుకుంటాం. 2047 విధానాలపై పని చేయండి. మళ్లీ ఐదేళ్ల తర్వాత నేను వస్తానని కలలు కనేవారికి ఫుల్ స్టాప్ పెట్టేద్దాం అని ఆమె తెలిపారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే పని చేయాలని కోరుకుంటున్నానని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ఇంకా ఎక్కువే చేయగలిగేదని కానీ మనం శక్తితో పాటూ సంయమనం పాటించామని అన్నారు. ఆపేషన్ సిందూర్ ద్వారా మేక్ ఇన్ ఇండియా జాతీయ భద్రతకు ముఖ్యమైనదని నిరూపించబడిందని అన్నారు.

## మెడికల్ కాలేజీల ద్వారా ఆరోగ్య సేవలను జగన్ విస్తృత పరిచారు.

ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు.కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారని, ప్రస్తుత చంద్రబాబు పాలనలో ప్రజల ఆశలు అడియాశలయ్యాయని విడదల రజని అన్నారు. "పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఏం చేయాలనుకుంటోంది? ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు సకాలంలో విడుదల కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలను ఇలా పీడించడం తగదు" అని ఆమె వ్యాఖ్యానించారు.చంద్రబాబు పాలనలో రైతులు నిరసన బాట పట్టారని, కొత్త పరిశ్రమల ఏర్పాటు ఊసే లేదని రజని ఆరోపించారు. "ఆర్థిక అభివృద్ధి పేరుతో మీ మనుషులకు మేలు చేస్తున్నారు తప్ప, పేదలకు సంక్షేమం అందించాలన్న ఆలోచన చంద్రబాబుకు లేదు. ఇప్పుడు ఏ పథకం గురించి అడిగినా పీపీపీ (ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం) పద్ధతి అంటున్నారంటూ" ఆమె మండిపడ్డారు.జగన్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 17 కొత్త మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, వైద్య విద్యార్థుల ఆశలను నెరవేర్చాలని చూశారని రజని గుర్తుచేశారు. "కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసి, నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని జగన్ గారు భావించారు. అలాంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతోంది. ఒక సంస్థతో సర్వే చేయించి, ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా నివేదిక తెప్పించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను, ఒక్కో కాలేజీని సంవత్సరానికి కేవలం 5 వేల రూపాయలకు లీజుకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం?" అని ఆమె ప్రశ్నించారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆ బాధ్యత నుంచి చంద్రబాబు సర్కారు తప్పుకోవడం సరికాదని విడదల రజని హితవు పలికారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తప్పకుండా సమీక్షిస్తామని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైఎస్ జగన్ చేసిన ఏర్పాట్లను కూడా ప్రస్తుత ప్రభుత్వం నాశనం చేసిందని, దీనివల్ల గిరిజనులకు మళ్లీ డోలీ కష్టాలు తప్పడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు ప్రజలను పట్టి పీడిస్తున్నారని, ఆయన చెప్పేదానికి చేసే దానికి ఏమాత్రం సంబంధం ఉండదని మాజీ మంత్రి విడదల రజని అన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు, వైద్యారోగ్య రంగాల నిర్వీర్యంపై తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు చేప్పేవన్నీ అబద్ధాలే. చెప్పే ఏ మాట మీద ఆయన నిలబడరు. ఎంతో దూరదృష్టితో వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. ఐదు కాలేజీలను మా ప్రభుత్వ హయాంలో నిర్మించాం. మెడికల్ కాలేజీల ద్వారా ఆరోగ్య సేవలను జగన్ విస్తృత పరిచారు. వైద్య విద్య చదివేవారి ఆశలను నిజం చేయాలని జగన్ చూశారు. కార్పొరేట్ స్థాయిలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని ఆయన భావించారు. నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించటానికి జగన్ అడుగులేశారు.. అలాంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రయివేటీకరణ చేస్తున్నారు. ఒక సంస్థతో సర్వే చేయించినట్టుగా కథ నడిపి వారితో ఫీజుబులిటీ రిపోర్టును తెప్పించారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో వారికి అనుగుణంగా రిపోర్టు ఇచ్చారు. ఒక్కో కాలేజీని సంవత్సరానికి రూ.5 వేల చొప్పున లీజుకు ఇస్తున్నారు.

## సీఎం రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలి

(ఎన్‌డీఎస్‌ఏ) చేసిన వాదనలు తప్పులతడక అని తేలిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు తరహాలో మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించాలన్నారు. నాణ్యత లేనిది కాళేశ్వరం ప్రాజెక్టులో కాదని, కాయిగ్రెస్, బీజేపీలే చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆయున మండిపడ్డారు. కనీస నాణ్యత పరీక్షలు చేయకుండా, శాస్త్రీయడేటాను సేకరించకుండా ఎన్‌డీఎస్‌ఏ రూపొందించిన నివేదికను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ తిరస్కరించడమే దీనికి సాక్ష్యమని పేర్కొన్నారు. లండన్ పర్యటనలో ఉన్న కేటీఆర్ ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్‌ను బదనాం చేసేందుకు, పార్టీని దెబ్బతీసేందుకు ఎన్‌డీఎస్‌ఏ ఈ నివేదిక ఇచ్చిందని మండిపడ్డారు. ఎల్‌అండ్‌టీ తాజా ప్రకటనతో మేడిగడ్డ బరాజ్‌పై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదిక బూటకమని బయట పడిందని కేటీఆర్ అన్నారు. ఊహాజనితమైన నివేదికను క్రూర రాజకీయ ఎజెండాతో కాంగ్రెస్, బీజేపీ కేంద్ర కార్యాలయాల్లో తయారు చేశారని మండిపడ్డారు. పనికిరాని ఆ నివేదిక తమకు ప్రామాణికమని సీఎం రేవంత్ చెప్పడం ప్రభుత్వ అసమర్థ, దివాలాకోరు విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంట ఎండి, 500మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండా ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికను ఎల్‌అండ్‌టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏ మూలకు వెళ్లినా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు. లండన్ పర్యటనలో ఉన్న ఆయన బీఆర్ఎస్‌కు చెందిన ఎన్ఆర్ఐ నేతలతో సమావేశమయ్యారు. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) లోనూ పార్టీ రజతోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే అమెరికాలోని డాలస్ నగరంలో జూన్ 1వ తేదీన సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇదే క్రమంలో త్వరలో యూకేలోను సంబరాలు నిర్వహిస్తామని, ఈ సంబరాలకు స్వయంగా తాను హాజరు కావడంతో పాటు పార్టీ సీనియర్ నేతలు, తెలంగాణ కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వస్తారని కేటీఆర్ తెలిపారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**యర్రగొండపాలెం మే 30 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జూన్ రెండవ తేదీన మండల కార్యాల వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవెండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలాల నిర్మాణం చేపట్టిందని వాటిల్లో 50 శాతం కూడా పూర్తి కాలేదని, ఆగిపోయిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన హామీలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలని, సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో తేదీ జరిగే ధర్నాకు సిపిఐ పార్టీ సానుభూతిపరులు, సభ్యులు, అర్హులైన పేదలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల సహాయ కార్యదర్శులు వై వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు

ఈ రోజు దాత కీర్తిశేషులు కొత్త నారాయణమూర్తి గారి కుమారుడు కీర్తిశేషులు కొత్త వీర్రాజు గారి జ్ఞాపకార్థం కొత్త కొండ బాబు మజ్జిగ పంపిణీ నిర్వహించారు.



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 30 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రతి రోజు బాటసారిలకు, వాహన శోధకులకు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 76 రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈరోజు కీర్తిశేషులు కొత్త నారాయణమూర్తి గారి కుమారుడు కొత్త వీర్రాజు గారి జ్ఞాపకార్థం వారి సోదరుడు కొత్త కొండబాబు ఆర్థిక సహాయంతో 76వ రోజు శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని . ఎవరైనా వాళ్ళ పెళ్లిరోజు లేదా పుట్టినరోజు జరుపుకుంటే ఆరోజు మజ్జిగ పంపిణీ నిర్వహించాలనుకునేవారు వాసవి క్లబ్ వారిని సంప్రదించి ప్రజల దాహార్తిని తీర్చాలని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, , పొట్టి వీర్రాజు, మానేపల్లి రామానుజ, మాతం శెట్టి నారాయణ, నిట్టల శ్రీనివాస్ కుమార్, కొత్త నాగ పండు ఉద్దగిరి కామేష్, కాకి ఆనంద్, కాకి విజయ్ కుమార్ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు,వాసవి , వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

ఎంపీడీవో" జిడివి ప్రసాదరావు."



**మే 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలోనీ వివిధ అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ఒక రోజు ముందుగానే ఆందజేస్తున్నట్టు ఎంపీడీవో జిడివి ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు కొయ్యూరు మండలంలో ఉన్న 23 సచివాలయాల పరిదిలో ఉన్న మారుమూల గిరిజన గ్రామాలతో సైతం 7528 మందికి రూ.3 కోట్ల 14 లక్షల 61 వేల 500రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. వృద్యాప్య, వితంతు, వికలాంగులతో పాటు ఇతర పింఛన్ల దారులకు ఒకే రోజు శతశాతం నేరుగా అందజేసేందుకు ఇప్పటికే తగిన అదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే (అంటే జూన్ 1వ తేది ఆదివారం కావటంతో) లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా 31 వ తేదీనే మండలంలో పింఛన్ల పంపిణీ చేస్తున్నట్టు ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు.

# రేషన్ డిపోలు వద్ద బియ్యం పంపిణీ నీ విజయవంతం చేయాలన్న

వెలగల వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ మాట్లాడుతూ వచ్చే నెల ఒకటవ తేదీ ఆదివారం మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు నాతవరం మండలంలో గల ప్రతి పంచాయతీలో రేషన్ డిపో దగ్గర ఉచిత రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతున్నందున ప్రతి రేషన్ కార్డును లబ్ధిదారునికి రేషన్ పంపిణీ అవుతుందో లేదో అని చూసే బాధ్యత ఆ పంచాయతీలో కూటమి నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# ఉపాధి హామీ పథకం లో అవినీతిపై వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

జనసేన పార్టీ ఇన్చార్జి సూర్యచంద్రకు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చెర్లోపాలెం గ్రామపంచాయతీ లో గత కొన్ని సంవత్సరములుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం లో వీఆర్పీగా పనిచేస్తున్న అస్సామీ స్థానిక నాయకులు అండదండలతో అవినీతికి పాల్పడుతున్నారని గ్రామంలో లేకపోయినా తెలంగాణ పరిసర ప్రాంతాలలో పని చేసుకుంటున్నా కొంతమంది వ్యక్తుల పేర్లు ఇక్కడ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నట్లు చూపించి మస్తర్లు వేసి వారి పేరున వచ్చిన డబ్బులను మీరు సంపాదించుకుంటూ ఉన్నారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని చెర్లోపాలెం గ్రామపంచాయతీలో గల మహాత్మా గాంధీ జాతి ఉపాధి పథకం జాబ్ కార్డు కూలీలు శుక్రవారం నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్రకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఇటువంటి సమస్యలు పునరావతం కాకుండా చూస్తామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది అని వారు ఆపోయారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 1న వైయస్సార్సీపి కార్యకర్తల సమావేశం

మండల పార్టీ అధ్యక్షుడు ఎం. జగ్గు బాబు.



**వేపాడ మే 30 (అఖండ భూమి న్యూస్):** జూన్ 1న ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరు జగ్గి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యకర్తల సమావేశం కొత్తవలస వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందన్నా రు.శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించబోయే కార్యకర్తల సమావేశానికి మండలంలో ఉన్న సీనియర్ నాయకులు ఎంపీపీ, జడ్పీటీసీలు, ముఖ్య నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# త్రాగునీరు ఇప్పించండి మహాప్రభో



అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం.

ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం. లిఎన్.కె.ఆర్ పురం ఎస్సీ ఎస్టీ కాలనీ మహిళలు.





**వేపాడ మే 30 (అఖండ భూమి న్యూస్):** ( కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామల్లో ప్రజలకు కనీస అవసరాలయిన మౌలికవసతులు త్రాగు నీరు, రోడ్డులు,వీధి లైట్లు, డ్రైనేజీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిధులు మాంజూరు చేసి తక్షణమే ప్రజా అవసరాలు తీర్చాలని మండల పరిషత్ అధికారులకు పంచాయతీ అధికారులకు తెలిసినప్పటికీ వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా పెడచేవిన పెడుతున్నారని చెప్పక తప్పదు.) మండలంలోని నీలకంఠ రాజపురం పంచాయితీలో గల ఎస్సీ ఎస్టీ కాలనీకు రెండు,సంవత్సరాలుగా త్రాగునీటికి ఇక్కట్లు పడుతున్నప్పటికీ అధికారులకు ఫిర్యాదులు చేసిన నేటికీపట్టించుకోకపోవడంతో ఎస్సీ ఎస్టీ కాలనీ మహిళలు త్రాగునీరు ఇప్పించాలంటూ నిరసన వ్యక్తం చేశారు.గ్రామంలో మంచినీటి పథకం నుండి అందిస్తున్న కోలాయినీరు ఎస్సీ ఎస్టీ కాలనీ మాత్రం అంత లేదు.రక్షిత మంచినీటి పథకం ట్యాంకు నుండి కొళాయిలకు త్రాగునీరు వదలగానే గ్రామంలో డబ్బున్న ధనికులు కొళాయి పైపులకు మోటార్లు అమర్చి వాటి ద్వారా వారి ఇళ్లల్లో ఉన్న వాటర్ ట్యాంకులకు స్టోరేజ్ చేసుకోవడంతో ఎస్సీ ఎస్టీ కాలనీ వాసులకు నీరు అందడం లేదని వాపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటింటికి తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో జలజీవన్ మిషన్ పథకం అమలు చేసినా నీలకంఠరాజపురంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా మంచినీరు అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందని మండిపడుతున్నారు.ఈ గ్రామంలో దశాబ్దాల కాలం క్రిందట మంచినీటి పథకం నిర్మించినా అది శిథిలావస్థకు చేరుకోవడమే కాకుండా,గ్రామస్తుల అవసరాలకు త్రాగునీరు అందించలేకపోతోంది.ఈ పథకంనిర్వాహణలో అనేక ఇబ్బందులు చోటుచేసుకున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు, పట్టించుకోవడం లేదని ఎస్సీ, ఎస్టీ కాలనీల ప్రజలు వాపోతున్నారు.ఈ ఈ విషయమై రెండేళ్లుగా అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో ఎస్సీ ఎస్టీ కాలనీల మహిళలంతా ఖాళీ బిందెలతో త్రాగునీరు అందించి సమస్యను పరిష్కరించండి మహాప్రభో అంటూ గ్రామంలో నిరసన ప్రదర్శన చేశారు. రక్షిత మంచినీటి పథకం ద్వారా గ్రామంలో అందరికీ నీరు అందిస్తున్నా మా ఎస్సీ ఎస్టీ కాలనీలకు నీరు అందించకపోవడంపై అధికారులు నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మా ఎస్సీ ఎస్టీల ప్రజల పట్ల అధికారులు చిన్న చూపు చూడడం ఎంతవరకు సమంజసం అంటూనిలదీశారు.మా గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని సచివాలయం వద్ద నిరసనలు తెలియజేయడమే కాకుండా అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూపట్టిం చుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గత మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శి సచివాలయంలో అందుబాటులో లేక అనేక అవస్థలు పడుతున్నామని, ఇన్చార్జి పేరుతో పంచాయితీ కార్యదర్శిని టీ. కన్నం నాయుడును నియమించిన ఆయన అందుబాటులో లేకుండా పోయారని తద్వారా త్రాగునీటి సమస్య మరింత ఎక్కువైందని వారంతా ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీలకంటరాజపురం ఎస్సీ ఎస్టీ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారంతా కోరుతున్నారు. లి ఈ విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సూర్యనారాయణ, టీ కన్నం నాయుడు లను వివరణ కోరెందుకు విశాలాంధ్ర ఫోన్ చేయగా వారు అందుబాటులోకి రాలేదు.

**గ్రామ సర్పంచ్ గుడివాడ దేవి : -** గ్రామంలో ఎస్సీ ఎస్టీ కాలనీకి త్రాగునీరు అందలేదని పంచాయతీ కార్యదర్శితో పాటు మండల అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన తన మాటను లెక్కచేయకపోవడంతో పాటు దళితులకు నీరు అందించకపోవడం దారుణమని అన్నారు. గ్రామంలో దళిత సర్పంచిగా నా మాట లెక్కచేయని అధికారులు నిర్లక్ష్యతో రెండేళ్లుగా గ్రామంలో ఎస్సీ ఎస్టీలు త్రాగునీటికి నోచుకో పోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . అలాగే ఎస్సీ ఎస్టీలకు రక్షిత మంచినీటి మంచి పథకం నిర్మించాలని కోరగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు రక్షిత మంచినీటి పథకం మంజూరు అయిందని చెప్పడమే తప్ప నేటికీ నిర్మించలేదు అన్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని ఆమె అన్నారు.

# బాపట్ల లో సిఐటియు ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మే 30 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల జిల్లా కేంద్రంలో సిఐటియు ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని బాపట్లలోని పాత బస్టాండ్ ఆటో పాయింట్ వద్ద జెండా సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుచ్చిరాజు బ్రహ్మంఆవిష్కరించారు సిఐటియు బాపట్ల పట్టణ నాయకులు కె. శరత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్) అనే పేరుతో కార్మిక కర్షకులు జత కూర్చి పరిశ్రమలలో ఫ్యాక్టరీలలో ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థలలో యూనియన్లు ఏర్పాటు చేసి కార్మికుడికి చందవలసినటువంటి హక్కులను అందించేదాన్ని సీఐటీయు యూనియన్ దేశంలోనే ముందుంటుందని ఏ కార్మికుడికి సమస్య వచ్చిన ఆ సమస్య పరిష్కరించే అంతవరకు పోరాటాల నిర్వహించి తద్వారా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కుట్ర పూరిత ధోరణిగా వ్యవహరిస్తూ యజమాన్యానికి కార్మికులను బానిసలుగా మార్చేందుకే లేబర్ కోడ్స్ చట్టాలను అమలు చేసేందుకు ప్రణాళిక చేసిందని అన్నారు. బాపట్ల సిఐటియు అధ్యక్షులు ఓ.లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికులందరూ ఎన్నో పోరాటాలతో త్యాగాలతో పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుంది అన్నారు లేబర్ కోడ్స్ చట్టాలు తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కూడా చట్టాలను తిప్పి కొట్టాలన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సమ్మె హక్కును వేతనాల పెంపుదలను, ఉద్యోగ భద్రత ఉద్యోగ భద్రత ఇవన్నీ లేబర్ కోడ్స్ చట్టం అమలు అయితే రద్దు జరుగుతుంది అన్నారు. కార్పొరేట్ కంపెనీ యాజమాన్యాల స్వలాభం కోసం కార్మికుల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం చర్యలను వ్యతిరేకిస్తూ హక్కుల పోరాటాలకై దేశవ్యాప్తంగా జులై 9వ తారీఖున చేపట్టిన దేశవ్యాప్త బందుకు కార్మికులందరూ ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సిఐటియు నాయకులు కర్రీ శ్రీనివాస్ దుర్గారావు అంజి,వలి నాగబాబు,చరణ్ హరిబాబు ఆటో మరియు మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు తీర్మానాలు నమ్మేస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.కే. విశ్వేశ్వర రెడ్డి



**తూర్పుగోదావరి జిల్లాబీ మే 30 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.కే. విశ్వేశ్వర రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఇంతవరకు అమలు చేయని చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, మరలా ఇప్పుడు కడపలో జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన తీర్మానాలు, ప్రమాణాలు చేశారని రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరని, ఇక నమ్మరని అన్నారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, పిసిసి సభ్యులు కిషోర్ జైన్, జిల్లా ఎస్సీ సెల్ బత్తిన చంద్రరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకులు కోడినాగుల పట్టాభి, మైనారిటీ నాయకులు జావిద్ అత్తర్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# 79 కేజీల గంజాయి తో వ్యక్తి అరెస్టు

కొయ్యూరుఎస్ ఐ "కిషోర్ వర్మ."



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 30 (అఖండ భూమి న్యూస్):** మండల శివారు లో కారులో గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఒక వ్యక్తినీ అరెస్టు చేసి ఆతని నుంచి 79.47 కేజీల గంజాయని స్వాధీనం చేసుకున్నట్లుకొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు కొయ్యూరు మండలంలోని మునకలపాడు శివారు నుంచి శుక్రవారం సాయింత్రం వేళలో గంజాయి అక్రమంగా తరలిస్తారనీ సమాచారం ఉందని ఎస్ ఐ తెలిపారు. దీంతో ఆయా ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా అన్నమయ్య జిల్లా, పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు ఒరిస్సా నుండీ కారులో బెంగుళూరు కు గంజాయి తరలిస్తూ పట్టుబడినట్టు ఎస్ ఐ తెలిపారు. దీంతో ముద్దయి నీ అరెస్టు చేసి కారు, గంజాయి నీ స్వాధీన పరచుకున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 3,97,350 రూపాయిలు ఉంటుందన్నారు. అతని పై కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

# దళితులపై దాడులు ఆగేది ఎన్నడు......?

గుంటూరు జిల్లా పితాపురం గ్రామ దళితుల దాడులపై నిరసన...



**మే 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు బేతంచెర్ల దళిత సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తాలూకా రాజయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు దళితులపై దాడులను ఆపలేకపోతున్నాయని, కూటమి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కూడా గుంటూరు జిల్లా పితాపురం గ్రామంలోని దళితులపై ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ అమానుషంగా దాడులు చేయడం చాలా అమానుషమైన సంఘటన అని, నాగరికత పెరుగుతున్నప్పటికీ సమాజంలో విద్యావంతులు ఉన్నప్పటికీ దళితులపై అవగాహన లేని సంఘటనలు నిర్వహిస్తున్నారని అలాంటి వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా రాజయ్య మాదిగ అన్నారు . అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తూ వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బయ్య, మధు, మద్దిలేటి స్వామి, రాంబాబు, నిమ్మకాయల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నగదు కోసం కూలీలు ఎదురుచూపులు

ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అందేనా

అధికారుల అలసత్వమా...?

ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యమా ...?

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మే 30 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు 2025 సంవత్సరంలో బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలో 14 గ్రామపంచాయతీ పరిధిలోని ఏప్రిల్, మే 2 నెలలు పనులు మొదలుపెట్టి చేస్తున్నప్పటికీ మే నెలలో మొదటి వారం మాత్రమే చేసిన పనులకు వేతనాలు బ్యాంకులలో జమ అయ్యాయని ఆప్పటినుండి ఇప్పటివరకు సుమారు 60 రోజులు పైగా పనులు చేసిన కూలీలకు ఇంతవరకు రోజువారి వేతనాలు బ్యాంకులలో జమ కాలేదని పనిచేస్తున్న కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు గ్రామాలలో ఉపాధి పనులు లేనప్పుడు ఇతర ప్రాంతాలకు పనుల కోసం వలస వెళ్లకుండా తమ గ్రామంలోని పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన పనులను గుర్తించి కల్పిస్తుంది. దీనిలో భాగంగా పిట్టలవానిపాలెం మండలంలో ని ఉపాధి హామీ పనులు మొదలుపెట్టి రెండు నెలలు అయినా వేతనాలు ఇంతవరకు బ్యాంకులో జమ కాలేదన్నారు అధికారుల అలసత్వమా. ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యమా అని ఉపాధి హామీ కూలీలు ప్రశ్నిస్తున్నారు.ఏ రోజుకు ఆరోజు కూలిపని చేసి కుటుంబం పోషించుకునే పరిస్థితి ఉన్న అనేక కుటుంబాల వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు వేతనాలు (నగదు) అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# చెరువుల్ని పూర్తిగా నింపి, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

పట్టణ ప్రజలకు తాగునీరు అందించే చెరువుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి

సాగర్ నీటితో చెరువులు నింపి, వృథాలేకుండా ప్రజలకు నీరు అందించాలని అధికారులకు ఆదేశం

**చిలకలూరిపేట మే 30 (అఖండ భూమి న్యూస్):** పట్టణ ప్రజలకు తాగునీరు అందించే రెండు మంచినీటి చెరువుల్ని సాగర్ నీటితో పూర్తిగా నింపి, ప్రజలకు నీటిఇబ్బందులు లేకుండా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు. పట్టణశివారులోని తాగునీటి చెరువుల్లోకి చేస్తున్న నీటి పంపింగ్ ను శుక్రవారం ప్రత్తిపాటి అధికారులతో కలిసి పరిశీలించారు. ఒకట్రెండు రోజుల్లో సాగర్ నుంచి వచ్చే నీటితో చెరువులు సంపూర్ణంగా నిండాలని, నీటి పంపింగ్ లో ఎదురయ్యే సమస్యల్ని త్వరగా అధిగమించాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అన్ని మోటార్లు రన్ చేసి త్వరగా చెరువుల్లోకి నీరు వచ్చేలా చూడాలన్నారు. తర్వాత ఆ నీటిని నిత్యం నిర్ణీత సమయానికి ప్రజలకు సక్రమంగా అందించాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది చెరువులు నిండుకుండల్లా జలకళను సంతరించుకున్నాయని, నీరు సమృద్ధిగా ఉండటంతో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు ఉండవని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వం పట్టణ ప్రజలకు సక్రమంగా తాగునీరు కూడా అందించలేదన్న ప్రత్తిపాటి, కూటమిప్రభుత్వంలో నిత్యం నీటిసరఫరా జరిగేలా అన్నిచర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే నైరుతి ప్రభావంతో వర్షాలు ప్రారంభమై, పై ప్రాంతం నుంచి నాగార్జున సాగర్ కు వరద వస్తోందని, త్వరలోనే సాగర్ ఆయకట్టు







రైతులకు సాగునీరు కూడా విడుదల చేయడం జరుగుతుందన్నారు.

### రైతుల్ని మోసగించేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోండి...

తొలకరి వానలు మొదలవడంతో రైతులు సాగుపనుల్లో నిమగ్నమయ్యారని, ఖరీఫ్ ప్రారంభం దృష్ట్యా వ్యవసాయ అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. విత్తనాలు, ఎరువులు సరిపడినన్ని అందుబాటులో ఉంచడమేగాక, సకాంలో అవి రైతులకు అందించాల్సిన బాధ్యత అధికారులదేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నకిలీ విత్తనాల తయారీ.. అమ్మకందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతుల్ని మోసగించి లాభపడదామనుకునే వారి ఆటకట్టించాలని ప్రత్తిపాటి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. విత్తన, ఎరువుల వ్యాపారం చేసేవారిపై పూర్తి నిఘా ఉంచాలని, నకిలీవి అంటగట్టి రైతుల్ని మోసగించేవారిని చట్టపరంగా శిక్షించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. చెరువుల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమల రవి, జంగా వినాయకరావు, జంగా సుజాత, తుపాకుల అప్పారావు తదితరులున్నారు.

# జగన్ సంకుచిత మనస్తత్వం వల్లే పేదలు గృహయోగానికి దూరమయ్యారు : మాజీమంత్రి ప్రత్తిపాటి









పేదలకు సొంతిళ్లు లేకుండా చేసి, 5 ఏళ్లు వారిని ఏడిపించిన ఘనత జగన్ దే.

టిడ్కో గృహాలు పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట మే 30 (అఖండ భూమి న్యూస్):** జగన్మోహన్ రెడ్డి అసూయ, దుగ్ధ ఇళ్లులేని నిరుపేదలకు శాపంగా మారిందని, చంద్రబాబు 2014-19లో నిర్మించిన టిడ్కో ఇళ్లలో చిన్నచిన్న పనులు చేయించి పేదలకు ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వానికి మనసురాలేదని మాజీమంత్రి , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ శివారులోని ఎన్టీఆర్ నగర్ టిడ్కో సముదాయంలో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ లబ్ధిదారులకు అందించాల్సిన సీలింగ్ ఫ్యాన్ల పంపిణీ ప్రారంభించిన మాజీమంత్రి, గృహస్తులకు ఫ్యాన్లు అందించి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. పేదలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, వారిని ఒక ఇంటివారిని చేయాలన్న సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల భాగస్వామ్యంతో 2014-19లో టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. టీడీపీ హయాంలోనే ఇళ్ల నిర్మాణం 80 నుంచి 90 శాతం వరకు పూర్తైందని, రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మౌలికవసతుల కల్పన పనులే నిలిచిపోయాయన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబు కట్టించిన ఇళ్లు పేదలకు ఇస్తే, తనకేమి ప్రయోజనమని భావించి బంగారం లాంటి ఇళ్లను పాడు పెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబుకు, టీడీపీకి పేరొస్తుందన్న దుగ్ధ, అసూయతోనే జగన్ పేదలను 5 ఏళ్లపాటు ఏడిపించాడన్నారు. నివాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించకుండా ఇళ్లను పాడుపెట్టింది కాక, తన పార్టీ రంగులేయించి, తానే నిర్మించినట్టు జగన్ గొప్పలు చెప్పుకున్నాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ఇళ్లనిర్మాణపనులు చేసిన కాంట్రాక్టర్లకు వైసీపీప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో వారు చేస్తున్న పనులు కూడా ఆపేశారన్నారు. దాంతో నిర్మాణదశ పూర్తై, నివాసానికి సిద్ధంగా ఉన్న లక్షల ఇళ్లు దయ్యాలకు ఆవాసాలుగా మారి నిరుపయోగంగా మారిపోయాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ విపరీత మనస్తత్వానికి ఇదొక నిదర్శనమని, దానివల్లే ఎంతోమంది ఇళ్లులేని పేదలు నివాసయోగానికి దూరమై 5 ఏళ్లు ఎన్నో బాధలు పడ్డారన్నారు. అహంకారం, నిర్లక్ష్యంతో వ్యవహరించబట్టే 2024 ఎన్నికల్లో జగన్ ను, ఆయన పార్టీని ప్రజలు శాశ్వతంగా సాగనంపారని ప్రత్తిపాటి తెలిపారు.

**విధి దీపాలు వెలగడంలేదు...**

వీధిదీపాలు వెలగడం లేదని, రోడ్లమరమ్మతులు చేయాలని, రోడ్లపక్కన ఉన్న పిచ్చిమొక్కల్ని తొలగించాలని టిడ్కో లబ్ధిదారులు ప్రత్తిపాటి కి తెలియచేయడంతో, అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యల్ని పరిష్కరించాలని ఆదేశించారు. ఇళ్లలో నివాసముండే వారికి ఏ ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు షేక్ టిడీపీ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, జంగా సుజాత, జంగా వినాయకరావు, టీడీపీ నాయకులు, తదితరులున్నారు.

# వేలూరు డొంక రోడ్డు లో ఘనంగా ప్రత్తిపాటి జన్మదిన వేడుకలు

బెజ్జం రవి ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ...

**చిలకలూరిపేట మే 30 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 11వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు బెజ్జం రవి పఠాన్ సుభాని వార్డు నాయకులు కలిసి నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం వేలూరు డొంక రోడ్డు లో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొని ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలను పేదల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.తదుపరి నూతన వస్త్రాలను అక్కడి స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరిశ్రమించే మన నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని వాడా వాడల స్వచ్ఛందంగా ప్రజల ముందుకు వచ్చి చేస్తున్నారు అంటే ఆయన పట్ల నియోజవర్గ ప్రజలకు ఉన్న అభిమానం ఏమిటనేది 5 ఏళ్ల కే నియోజకవర్గం వదలి పారిపోయిన నాయకురాలు గుర్తు ఉంచుకోవాలని హితవు పలికారు, ఆకాశం పై ఉమ్ము వేస్తే అది తిరిగి మన పైన పడుతుందనేది ఎంత సత్యమో 25 ఏళ్ల రాజకీయ జీవితంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న ఏకైక నాయకుడు చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్ తరాల వారి కోసం మౌలిక వసతుల కల్పనకు, విద్యా, వైద్యం, కార్మిక రంగాల వారికి,రైతులకు, పర్యాటక రంగం అభివృద్ధి కానివ్వండి ఇప్పటివరకు వేల కోట్ల రూపాయల నిధులతో అభివృధి చేసింది మన నాయకుడు పత్తిపాటి . ఆ విషయం నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుసు, గురివింద తన కిందఉన్న నలుపు ఎరగనట్టు, ఒక మొక్క మాట్లాడుతుంది ఆ మొక్కకు రాజకీయం అంటే పెత్తనం చలయించటం.తప్పుడు కేసులు పెట్టి జైలుకి పంపడం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి సోషల్ మీడియా లో ప్రచారం చేసుకోవడం బెదిరించి డబ్బులు దండుకోవడం ప్రైవేట్ సైన్యం పెట్టుకొని ప్రభుత్వ వ్యవస్థలు ధ్వంసం చేయడం. ఇదే ఆమె దృష్టిలో రాజకీయం అంటే. వారికి సూటి అడుగుతున్నాం ఎమ్మెల్యే గా గెలిచిన ఐదేళ్ల లో ఒక్కటంటే ఒక్క అభివృధి కార్యక్రమం మీ హయంలో చేపట్టారా...? ప్రజలు సరే కనీసం మీ గెలుపు కోసం పని చేసిన పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారా ?ఒక సారి ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు,సామాజిక స్పృహ సేవనీరతి కలిగిన మన శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం హర్షణీయం మని పేదల ఆశీస్సులు ఆ దేవదేవుని దీవెనలతో ప్రతిపాటి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరీ సదాశివరావు. రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమూలి సాంబశివరావు. జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ మజీద్. టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్. తుపాకుల అప్పారావు. బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు. వార్డు తెలుగు యువత నాయకుడు పఠాన్ మౌలా. షేక్ రఫీ. మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు







# పైలెట్ ప్రాజెక్ట్ భూభారతి అనుభవాలను ఇతర మండలాల్లో అవగాహన కల్పించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30 (అఖండ భూమి న్యూస్):** పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహించిన అనుభవాలను జిల్లాలోని మిగతా మండలాల్లోని రెవిన్యూ సిబ్బందికి వివరించడానికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర భూ పరిపాలన కమీషనర్ నవీన్ మిట్టల్ పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూ భారతి కార్యక్రమం పై నాలుగు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత జిల్లాలోని లింగంపేట్ మండలంలో భూ భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పై కమీషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలో 4225 దరఖాస్తులు రావడం జరిగాయని, వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ వివరించారు. ఆమోదం తెలిపిన వాటిలో విజయగాధలు తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్ పాల్గొన్నారు.

# త్రాగునీటి బోరు బావికి హెడ్ నిర్మాణం

హర్షం వ్యక్తం చేస్తున్న ఏ.ఎస్. పేట గ్రామస్తులు



**వేపాడ మే 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ఆకుల సీతంపేట గ్రామానికి చెందిన బంగారమ్మ తల్లి ఆలయం సమీపంలో తీయించిన బోరు బావికి హెడ్ నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ నిధులు రూ. 1లక్ష 20వేలతో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు ఈ బోరుబావిని తీయించారు.కాగా సోంపురం వేపాడ ఆర్ అండ్ బి, రహదారికి అనుకొని ఈ బోరు బావి తీయించడం వలన,ప్రయాణికులకు కూడా త్రాగునీటికి ఉపయోగపడుతుందని,అలాగే బంగారమ్మ తల్లి ఆలయం నిర్మాణం ప్రారంభంలో ఉన్నందున ఆలయ నిర్మాణానికి కూడా ఈ బోరుబావి ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ నిర్మాణ కార్యక్రమంలో ఆతవ సర్పంచ్ గొంప వేమనరాము వైసీపీ నాయకులు భోజంకి శ్రీనివాసరావు, కిలపర్తి మురళి, అడపా హరీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కి కృషి చేయాలి: మాజీ మంత్రి విడదల రజిని



**చిలకలూరిపేట మే 30 (అఖండ భూమి న్యూస్):** వైఎస్ఆర్సీపీ లో పదవులు పొందిన నాయకులు పార్టీ పటిష్టత కి కృషి చెయ్యాలని మాజీ మంత్రి విడదల రజిని సూచించారు.ఈ రోజు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా ఉపాదక్ష్యులుగా మరియు కార్యదర్శులు గా నియమితులైన మద్దూరి కోటిరెడ్డి , వలేటి వెంకటేశ్వరరావు ,జిల్లా అధికార ప్రతినిధులుగా నియమితులైన ఉడతా వెంకటేశ్వర రావు మరియు రాష్ట్ర ఐటీ విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ నియమితులైన పాలూరి అంజిరెడ్డి మాజీ మంత్రి విడదల రజిని ని వారి నివాసంలో కలసి వారు వివిధ హోదాల్లో నియామకంకావటా నికిసహకరించినందుకు గాను కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకొని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారుమరియు జగనన్న హయంలో మనం ప్రజలకి చేసిన మేలు,ప్రజల పట్ల మనం చూపిన ప్రేమ నేడు ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం లో కరువయ్యాయని,మనం చేసిన మంచి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రతి పేదవాడికి మనం చేసిన సంక్షేమం, చేసిన అభివృధి ఎప్పటికీ మర్చిపోరు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు అని తెలిపారు.రాబోయే రోజుల్లో అందరం కష్టపడి పని చేసి జగన్ మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రి చెయ్యడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాతవరంలో యోగ ఆంధ్ర లో పాల్గొన్న



**మే 30 (అఖండ భూమి న్యూస్):** మండల వెలుగు సిబ్బంది అనకాపల్లి జిల్లా నాతోరీరు మండల కేంద్రంలో యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాతవరం మండలం వెలుగు సిబ్బంది పాల్గొని యోగ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏ పి ఎం కనకరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా నీ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దాని వలన మనిషి వికాసం ఆగ్రోగ్యవంతంగా ఉండడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో ఏలు పెట్ల జ్యోతి ఆర్ వరలక్ష్మి కే దేవి ఎస్వి విజయ కుమారి సొమ్ము సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జిసిసి డిపోల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీకి చర్యలు

కొయ్యూరు జిసిసి బ్రాంచ్ మేనేజర్ "విజయకుమార్".



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 30 (అఖండ భూమి న్యూస్)**: రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారానే జూన్ నెల నుంచి నిత్యావసర సరుకుల పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో గిరిజన సహకార సంస్థ ద్వారా మండల పరిధిలో అన్నీ డిపోలకు, డీలర్ల షాప్ లలో ప్రజలకు అందుబాటులో అన్నీ సరుకులు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు కొయ్యూరు జిసిసి ఎం లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ సరమండ విజయకుమార్ తెలిపారు. స్థానిక బ్రాంచి కార్యాలయంలో శుక్రవారం కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిసిసి డివిజనల్ మరియూ జిఎం, ఎండి ఆదేశాలపై పాత పద్ధతిలోనే డిపోల ద్వారానే తిరిగి నిత్యావసర సరుకులు పంపిణీ జరిపేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్టు మేనేజర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 16,627 కార్డులు ఉండగా వీటికి పిడిఎస్ కోటగా 191.596 క్వింటాళ్ల, ఏ ఏ వై పథకం తో 774.86 క్వింటాళ్ళు, ఐసిడిఎస్ ప్రాజెక్టు నుంచి అంగన్వాడీ కేంద్రాలకు 80.40 క్వింటాళ్ల బియ్యం ను జిసిసి సంస్థ ద్వారా సరఫరా చేయనున్నట్టు ఆయన తెలిపారు. మొత్తం 57 జిసిసి డిపోలకు తమ సంస్థ రేషన్ తోపాటుగాపప్పులు , పంచదార,ఇతర నిత్యావసర సరుకులను జూన్ నుంచి పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు మేనేజర్ తెలిపారు. ప్రతి నెల రెగ్యులర్ విధానంలో భాగంగానే ఈ నెల ముందస్తుగా స్టాక్ నిల్వ చేసే విధంనాన్ని శుక్రవారం నాటికి దాదాపు 70శాతం సరఫరా పూర్తి చేశామన్నారు. అయితే మూడు రోజులుగా ఎడతెరుపు లేని వర్షాలు కురుస్తున్నందున మిగిలిన సరుకులను జూన్ ఒకటో తేదీ నాటికి పూర్తిగా స్టాక్ పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు బ్రాంచి మేనేజర్ విజయకుమార్, గోడౌన్ సూపర్డెంటెంట్ సారపు ధర్మరాజు లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల పై ప్రజలకు జిసిసి నుంచి ఇకపై అన్నీ నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుటకు చర్యలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

# మహానాడు ఘన విజయం వెనుక ప్రత్తిపాటి హస్తం ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదు

క్రమశిక్షణతో చేయి చేయి కలిపితేనే ఘనవిజయం సాధ్యం



**చిలకలూరిపేట మే 30 (అఖండ భూమి న్యూస్):** జన సమీకరణలో భాగంగా రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జిగా వ్యవహరించిన మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, ప్రతిపాటి పుల్లారావు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి అయిన చామర్తి జగన్మోహన్ రాజు తో కలిసి జన సమీకరణకు ఏర్పాట్లను పర్యవేక్షించారు పర్యవేక్షణలో భాగంగా ప్రత్తిపాటి ఆదేశాలతో జి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు నందలూరు మండలం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి అయిన షేక్ కరిముల్లా రాజంపేట రూరల్ మండలం. చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన ఐ టీడీపీ నాయకులు మారెళ్ళ అప్పారావు వీరబల్లి మండలం), లీగల్ సెల్ నాయకులు ఎమ్ వెంకటరావు సుండుపల్లి మండలం, చిలకలూరిపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్.సిద్దవటం మండలం.సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మురుకొండ మల్లిబాబు రాజంపేట అర్బన్, క్లస్టర్ ఇంచార్జ్ అయిన ముల్లా కరీముల్లా ఒంటిమిట్ట మండలం మొత్తం ఎడుగురిని ఆరు మండలాలకు ఒక్కరిని అర్బన్ ఇంచార్జ్ లుగా నియమించి స్థానిక నాయకులను సమన్వయం చేసుకుంటూ ఒక్క రాజంపేట నియోజకవర్గం నుండే ముప్పై అయిదు వేలకు పైగా జన సమీకరణ చెయ్యడంలోప్రత్తిపాటి పుల్లారావు కృషి ఎనలేనిదనీ మహానాడు కు వెళ్ళిన టీడీపీ నాయకులు పేర్కొన్నారు

# కాలువ నిర్మాణానికి సర్వే చేసిన ఇరిగేషన్ అధికారులు



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 30 (అఖండ భూమి న్యూస్): భీంగల్ మండల కేంద్రంలో మొగిలి చెరువు నుండి రాతం చెరువు వరకు ఇరిగేషన్ ఈఈ భాను ప్రకాష్ గారి ఆధ్వర్యంలో కాలువ నిర్మాణం కొరకు ఉమ్మడి సర్వే చేపట్టారు పట్టణంలోని మొగిలి చెరువు నుండి రాతం చెరువు కు దిగువ భాగంలో నీరు వెళ్లేందుకు వీలుగా కాలువ నిర్మాణం చేయనున్నారు. గతంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పట్టణం లోని మొగిలి చెరువు ను సందర్శించిన సంగతి తెలిసిందే. మొగిలి చెరువు ద్వారా దిగువ ప్రాంతం లో ఉన్న రాతం చెరువు లోకి నీరు వెళ్లేందుకు గతంలో ఉన్న సాగునీటి కాలువ ను లేకుండా చేసి ఇంటి స్థలాలు ఏర్పాటు చేసిన సంగతి ని ఎమ్మెల్యే గుర్తించారు. కాలువ లేక పోవడం కారణంగా ప్రతి వర్షాకాలం అయ్యప్ప నగర్, విగ్నేశ్వర కాలనీ, కొత్త బస్టాండ్ కాలనీ వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురై ఇంటి నుంచి బయట వెళ్లాలన్న భయాందోళనకు గురి అయ్యా కాలనీ వాసులు బాధ చూసి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు అధికారులు వచ్చేది వర్షాకాలం అని ప్రజలకు ఇబ్బంది కాకూడదని ఇరిగేషన్, రెవిన్యూ అధికారులకు కాలువ నిర్మాణం కొరకు సర్వే నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు తిరిగి వర్షాకాలం ప్రారంభం కావడం తో శుక్రవారం ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మొగిలి చెరువు ప్రాంతాన్ని మరో మారు పరిశీలన జరిపారు. చెరువు నిండుగా నిండి అలుగు ద్వారా నీరు దిగువ ప్రాంతం లోని రాతం చెరువులోకి వెళ్లేందుకు వీలుగా కాలువ నిర్మాణం చేపట్టెందుకు పరిశీలన జరిపారు. చెరువు ఆయకట్టు రైతులు, స్థానిక లీడర్ల నుండి అభిప్రాయాలు తీసుకున్నారు. కాలువ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వారం రోజుల్లో కాలువ పునరుద్ధరణ కార్యక్రమం చేపడతామన్నారు వీరి వెంట తహసీల్దార్ షబ్బీర్,ఇరిగేషన్ డిఈ నాగేశ్వర్, భీంగల్ ఎస్సై మహేష్, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్,ఇరిగేషన్,రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి, టౌన్ ప్రెసిడెంట్ జేజే నర్సయ్య,మల్లెల లక్ష్మణ్,కుంట రమేష్ డి నాగేందర్ బాబు వాకా మహేష్ తదితరులు ఉన్నారు.

# దేవాపూర్ సిమెంట్ ప్యాక్టరీ అధ్యక్ష ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించండి:గడ్డం బ్రదర్స్









బెల్లంపల్లి మే 30 (అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ఓరియంట్ దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ అధ్యక్ష ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విక్రమ్ ను బరిలో నిలుపుతున్నట్లు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,వివేక్ వెంకటస్వామి,వెడ్మ బొజ్జు తెలిపారు.శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..

**ఎమ్మెల్యే గడ్డం వినోద్:** పార్టీ ఆదేశాల మేరకు విక్రమ్ ను యూనియన్ ఎన్నికల్లో అభ్యర్థిగా నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వాలు దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ అభివృద్ధిని అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న ఆదివాసి ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని అన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీని,ఆదివాసి ప్రజల అభివృద్ధిని బలపరిచే అదృష్టం కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.కార్మికులు విక్రమ్ ను బలపరిచి అత్యధిక భారీ మెజారిటీతో కార్మిక యూనియన్ నాయకుడిగా గెలిపించాలని కోరారు.

**వెడ్మ బొజ్జు:** ప్రభుత్వాలు సిమెంట్ ఫ్యాక్టరీ పరిసరాలలో ఉన్న ఆదివాసి గిరిజన గోండు ప్రజలను వారి సంక్షేమాన్ని విస్మరించాయి.ఆదివాసి, గిరిజనేతరులు యూనియన్ ఎన్నికల్లో గెలవడంతో అక్కడి అమాయక ఆదివాసి ప్రజలు అవమానాలకు గురయ్యారు.ఈ విషయమై ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో చర్చించి ఆత్మగౌరవంతో బతికే ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని సూచించడం జరిగింది.ఇందులో భాగంగా యూనియన్ ఎన్నికల్లో అభ్యర్థిగా విక్రంను నియమించడం సంతోషకరమన్నారు. అక్కడి ప్రాంతంలోని ఆదివాసి గిరిజన గోండ్ ప్రజలు,సంఘాలు ఐక్యమత్యంతో ఉండి కాంగ్రెస్ అభ్యర్థి విక్రంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఐక్యత కోల్పోతే అవమానాలు పడడం సర్వసాధారణం అయిపోతుందని సూచించారు.

**ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి:** కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన కుటుంబం కాక వెంకటస్వామి కుటుంబం,వెంకటస్వామి కృషివల్లే సింగరేణి సంస్థ ఇప్పటికి మనుగడ సాగిస్తుంది.సింగరేణి కార్మికులకు అనేక హక్కులు కల్పించిన ఘనత కాక వెంకటస్వామి కుటుంబానిది అని ప్రజలు గుర్తుపెట్టుకున్నారు.ఇందులో భాగంగా ఆదివాసిలా ఆత్మ గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆదివాసీ యూనియన్ తరుపున విక్రంను అభ్యర్థిగా ప్రకటించారు.విక్రమ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కార్మికుల హక్కులు వారికి రావాల్సిన బెనిఫిట్స్ కు తాము అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు...

# గంటలో హైదరాబాదు నుండి తిరుపతి వెళ్లొచ్చు పట్టాలపై కాదు గాల్లో వెళ్లే రైలు గురించి తెలుసా







రంగారెడ్డి మే 30 (అఖండ భూమి న్యూస్): మనకు తెలిసినంతవరకు రైలు ఎంత వేగంగా వెళ్తుంది, ఏముంది గంటకు 100 లేదా అంతకంటే కాసే ఎక్కువగా వందే భారత్ రైలు కాస్త ఎక్కువ ఉండొచ్చు, అయితే గంటలో 600 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే రైళ్లు ఉందని మీకు తెలుసా..! ప్రపంచంలో సాధారణంగా రైళ్లు పట్టాలపై పరుగులు తీస్తాయి. ఇవి గంటల వ్యవధిలో వందల కిలోమీటర్ల దూరాన్ని పయనించగలవు. అయితే కొన్ని ప్రత్యేక రైళ్లు మాత్రం భూమిని తాకకుండా గాలిలో ప్రయాణిస్తాయి. ఇది నిజంగా వినడానికి ఆశ్చర్యంగా అనిపించొచ్చు, కానీ కొన్ని దేశాల్లో మాగ్లెవ్ టెక్నాలజీతో ఇది సాకారమవుతోంది. జపాన్‌లో మాగ్లెవ్ అనే అధునాతన రైలు వ్యవస్థ అమలులో ఉంది. ఈ రైలు "మాగ్నేటిక్ ల్వేటేషన్" టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. దీనిలో రైలు చక్రాలు ట్రాక్‌ను తాకవు. అయస్కాంత శక్తి ద్వారా గాల్లో తేలుతూ ప్రయాణిస్తుంది. దీంతో ఈ రైలు అత్యంత వేగంగా దూసుకెళ్తుంది. జపాన్ అభివృద్ధి చేసిన రైలు గంటకు 600 కి.మీ. వరకు దూసుకుపోతుంది. ఇది భూమికి కొద్దిగా పైకి లెవిటేట్ అయి ప్రయాణిస్తుంది. సాధారణంగా ఈ రైలు ట్రాక్‌పై ఒక అంగుళం నుంచి ఆరు అంగుళాల మధ్య ఎత్తులో తేలి ఉంటుంది. వేగంగా ప్రయాణించడమే కాకుండా, శబ్దం తక్కువగా ఉంటుంది.జపాన్‌తో పాటు చైనా కూడా మాగ్లెవ్ రైళ్లను విజయవంతంగా నడుపుతోంది. అక్కడి రైళ్లు కూడా గంటకు 430 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు. ఉదాహరణకి, ఢిల్లీ నుండి చండీగఢ్ వరకు ఉన్న దూరాన్ని అర్ధ గంటలో పూర్తిచేయగల శక్తి మాగ్లెవ్ రైళ్లకు ఉంది.భారతదేశంలో కూడా మాగ్లెవ్ టెక్నాలజీపై పరిశీలనలు జరుగుతున్నాయి. జపాన్ సహకారంతో ఈ సాంకేతికతను భారత్‌లో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. రవాణా ఖర్చు తక్కువగా ఉండటంతో పాటు, వేగం, సౌకర్యం విషయంలో ఇది విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ఒకవేళ భారత్‌లో ఈ రైళ్లు అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి తిరుపతికి కేవలం గంటలో దూసుకెళ్లొచ్చన్నమాట.

# శేరిలింగంపల్లి గోపీ చెరువు పుట్నాలకు అమ్ముకుంటున్న పాలిటికల్ అడుగంటి పోతున్న భూగర్భ జలాలు





## ఉసేత్తని మినీ ట్యాంక్ బండ్ వ్యవహారం...

శేరిలింగంపల్లి మే 30 (అఖండ భూమి న్యూస్): రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి 106 డివిజన్ పరిధిలోని గోపీ చెరువు రాజకీయ కబంధస్థాలలో నలిగిపోయి అక్రమణకు గురైందని స్థానిక ప్రజలు వాపోతున్నారు, కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు గోపీ చెరువులో వ్యర్థపదార్థాలు పోసి చెరువును కబ్జాలకు గురిచేసి అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్న స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్, పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నట్లు తెలిసింది, గోపి చెరువును టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత కార్పొరేటర్ మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేసి కాలుష్య నివారణకు చర్యలు తీసుకొని కట్టకు ఇరువైపులా పూల మొక్కలు, సిసి కెమెరాలు ఐమాక్స్ లైట్లు, ఏర్పాటు చేస్తామని స్తంభాలు పాతించారు, ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాకపోవడంతో ప్రజలు ఫక్కున నవ్వుతున్నారు, చెరువును కబ్జాకు గురి చేయడంతో చెరువులో నీరు నిలుపుదల లేకుండా ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది, ముఖ్యంగా గోపి చెరువు నిండడంతో లింగంపల్లి రైల్వే బ్రిడ్జిలో డ్రైనేజీ నీరు నిండిపోయి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది, అయినా ప్రభుత్వాలు రాజకీయ నాయకులు, ప్రస్తుత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేక పోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా గోపి చెరువు పరిస్థితి తయారయింది, ప్రభుత్వ భూములను నిలువు దోపిడీకి గురి చేయడంతో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ తో పాటు ఎమ్మార్వో తల పక్కకు పెట్టి నాకు ఏమీ తెలియదు అన్న చందంగా వ్యవహరిస్తున్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇలాంటి వ్యవహారాలతో గోపీ చెరువు పరిస్థితి రెంటికి చెడినా రేవడిలా తయారయిందని సర్వత్ర ఆరోపణలు వస్తున్నాయి, 106 డివిజన్లో ఎక్కడ చూసినా అవినీతి అక్రమ కట్టడాలు, దర్శనమిస్తాయే తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాకపోవడంతో ప్రజల మనసులో రాబోయే ఎన్నికలను గుర్తులో పెట్టుకొని అభివృద్ధి చేసే కార్పొరేటర్ లను గెలిపించుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది, ఇదిలా ఉండగా స్వగృహాలో ఆటస్థలాన్ని కబ్జా చేయడానికి గుర్తుతెలియని వ్యక్తులు కాలువలు తొవ్వించారని, అలాంటి వాటిని ఎవరి తవ్వించాలని టిఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే ఇప్పటివరకు ఎలాంటి సమాధానం చెప్పకపోవడం విడ్డూరంగా ఉందని వాపోయారు, ఇలాంటి దందాలకు స్వస్తి పలికి ప్రజలకు సేవ చేసే విధంగా బ్రతకాలని డిమాండ్ చేశారు,

## అయ్యా... కార్పొరేటర్ మధ్యాహ్నం కుక్కకు నీళ్లు కూడా దొరకని పరిస్థితి రాజీవ్ గృహకల్పలో ఏర్పడింది...






శేరిలింగంపల్లి మే 30 (అఖండ భూమి న్యూస్): అడ్డెడు వడ్లకు కాపు కాస్తే తూమెడి వడ్లు బుక్కిపోయిన చందంగా శేరిలింగంపల్లి 106 డివిజన్ రాజీవ్ గృహకల్పలో మంచినీటి కొరత ఏర్పడింది, ఒకరోజు తప్ప రెండవ రోజు విడుదల చేయడంతో ఇంటికి వచ్చే బంధువులు కూడా రాకుండా అయ్యారని కాలానీవాసులు వాపోతున్నారు, కనీసం పెంచుకున్న కుక్కకు నీళ్లు పోద్దాం అంటే నీళ్లు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది, ఉన్నదాంట్లో సర్దుకుపోదామంటే అదనపు నిర్మాణాలు చేపట్టడంతో రెండు ఇండ్లకు త్రాగునీరు సరిపోకపోవడంతో తికమక పడుతున్నారు, ఇలాంటి దుస్థితి ఎవరికోసం ఎవరు చేస్తున్నారు, ప్రజలు అర్థం చేసుకోవడం లేదా ఓట్ల కోసమా... మళ్లీ రాజకీయంగా ఎదుగుతామనే ఈ డ్రామాలు చేస్తున్నారా.. ఉన్నవాళ్లకే సరిపోయింది తప్ప లేనివాడికి ఇక్కడ ఏదీ లేదు.. కానీ దక్కించే రోజులు పేదలకు అండగా నిలిచి ముఖ్యమంత్రి రావడంతో సంతోషంగా ఉన్నారు, ఇలాంటి పనులు చేసిన కార్పొరేటర్ల పై ముఖ్యమంత్రి నిఘ గత ఎనిమిది సంవత్సరాల క్రితమే పెట్టినట్లు సమాచారం,

## ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా బిబిపేటలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు ముందు కాంగ్రెస్ నాయకుల ధర్నా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30 (అఖండ భూమి న్యూస్): కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పక్కన ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణం పూర్తి చేసిన ప్రోటోకాల్ ప్రకారం వచ్చి ప్రారంభోత్సవం చేయాల్సి ఉండగా ప్రారంభించకుండా కాంగ్రెస్ నాయకులపై విమర్శించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్, భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజులు అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు నమూనా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణానికి ప్రారంభించాల్సిన ఎమ్మెల్యే సమాచారం ఉన్న రాకపోవడంతో పాటు నాయకుల పై విమర్శలు చేయడం సరికాదని, అభివృద్ధిని మరింత వెనుకబాటుకు పాల్పడవద్దని అన్నారు. బీబీ పేటలో అభివృద్ధిని ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 5వ తేదీన గాంధీ చౌరస్తా దగ్గర మీరు చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలంటూ ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూమా గౌడ్, సలీం, మాజీ ఎంపిటిసి మేధర సత్తయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ వెంకట్, పరకాల రవి, మాజీ సర్పంచ్ వెంకటి, నాగరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు...! కొండ సురేఖ స్థానంలో ప్రభుత్వ విప్ కు అవకాశం



రంగారెడ్డి మే 30 (అఖండ భూమి న్యూస్): కే.బి. రాజు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు క్యాబినెట్ లో చోటు దక్కనున్నట్లుగా తెలుస్తోంది. ఆయనతో పాటు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి క్యాబినెట్ లో బెర్త్ ఖరారు కానున్నట్లు తెలుస్తోంది.మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలలో ఒకరికి ఛాన్స్ లభించే అవకాశం ఉంది. ఇక తరచూ వివాదాల్లో నిలుస్తున్న కొండా సురేఖను క్యాబినెట్ నుంచి తప్పించనున్నట్లు సమాచారం. కొండా సురేఖ సామాజికవర్గం నుంచి ఆది శ్రీనివాస్ కు అవకాశం కల్పించనున్నారు. జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం.మంత్రివర్గంలో ప్రస్తుతం ఆరు బెర్తులు ఖాళీలు ఉండగా నాలుగు బెర్తులను భర్తీ చేయనున్నట్లు టాక్. ఈసారి క్యాబినెట్ లో మాల, మాదిగ సామాజికవర్గాలకు ఛాన్స్ లేనట్లు తెలుస్తోంది. ఈ రెండు సామాజికవర్గాల మధ్య విబేదాలు ఉండటంతో అధిష్టానం హోల్డ్ లో పెట్టింది. దాదాపు ఏడాదిన్నర కాలంగా మంత్రివర్గ విస్తరణ కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. క్యాబినెట్ విస్తరణపై అనేక సమీక్షలు, సమావేశాలు జరిగాయి. అయినా ఈ వ్యవహారం కొలిక్కి రాక విస్తరణ అంశం వాయిదా పడుతూ వస్తోంది. ప్రధానంగా సామాజిక సమీకరణాలు సెట్ కాకపోవడం, కీలక నేతల మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం వంటి కారణాలతో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్ గా పార్టీ హైకమాండ్ ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పార్టీ కమిటీలకు హైకమాండ్ ఆమోదం తెలిపింది.మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా 12మందికి పైగా రేసులో ఉన్నారు. గతంలో హామీలు పొందిన వారు, సీనియర్ నేతలు పదవి కోసం పోటీ పడుతున్నారు. జిల్లాల సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని పదవులు భర్తీ చేయాలన్నది హైకమాండ్ యోచన.

## 14 పంటలకు కనీస మద్దతు ధర పెంచడంపై మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30 (అఖండ భూమి న్యూస్): భారతీయ జనతా కిసాన్ మోర్చా కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 14 పంటలకు ఎం ఎస్ పి (కనీస మద్దతు ధర) పెంచి రైతులకు సంతోషాన్ని తెచ్చిన ప్రధాని మోదీ చిత్ర పటానికి కామారెడ్డి జిలా కేంద్రంలోనీ నిజాం సాగర్ చౌరస్తా లో పాలాభిషేకం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం మన మోదీ గారు చేస్తున్న మంచికై చేస్తున్న నరేంద్ర మోదీ గారికి మద్దతుగా నేడు కిసాన్ మోర్చా నాయకులు పాలాభిషేకం చేయటం జరిగింది అని, అన్నదాతలకు అండదండగా నిలుస్తున్న నరేంద్ర మోదీ కి సదా, సర్వదా రుణపడి ఉంటామని అన్నారు. అన్నదాతకు మోదీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంపు చేసిందని, వరి మద్దతు ధర పెంపుతో క్వింటాకు రూ.2,369 అయిందని అన్నారు. ఒక వైపు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం జిలుగులు, జనుము సబ్సిడీ విత్తనాలపై రెట్టింపు చేసి రైతులపై కక్ష సాధింపు చేస్తుందని అన్నారు. అంతే కాకుండా ఎంఎస్పీకై రూ. 2.70 లక్షల కోట్ల కేటాయింపు హర్షణీయం అని అన్నారు. రైతులకు వడ్డీ రాయితీకై రూ. 15,642 కోట్ల నిధులు, పెట్టుబడిపై రైతులకు 50% లాభం ఉండేలా నిర్ణయం మోది ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఎంఎస్పీ పెరిగిన పంటలు వరి సాధారణ, గ్రేడ్-ఏ కి క్వింటాలు రూ.69 పెంపు, జొన్నలు క్వింటా రూ. 328 పెంపు, సజ్జలు క్వింటా రూ.150 పెంపు, రాగులు క్వింటా రూ.596 పెంపు, మొక్కజొన్న క్వింటా రూ.175 పెంపు, కందిపప్పు క్వింటా రూ.450 పెంపు, పెసర్లు క్వింటా రూ.86పెంపు, మినుములు క్వింటా రూ.400 పెంపు, వేరుసెనగ క్వింటా రూ.480 పెంపు, పొద్దుతిరుగు క్వింటా రూ.441 పెంపు, సోయాబీన్ క్వింటా రూ.436 పెంపు, కుసుములు క్వింటా రూ.579 పెంపు, ఒలిసెలు క్వింటా రూ.820 పెంపు పత్తి క్వింటా రూ.589 పెంపు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు, కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి, ఆనంద్ రావు, లింగారావు రాజు, జైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, వీరేశం రైతులు పాల్గొన్నారు.

అఖండ భూమి
శనివారం 31-05-2025

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

ఆర్ కృష్ణయ్య, భేరి రామ్ చందర్ యాదవ్ డిమాండ్...



**రంగారెడ్డి మే 30 (అఖండ భూమి న్యూస్):** విద్యానగర్ బిసి భవన్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ సంయుక్తంగా డిమాండ్ చేశారు, స్థానిక సంస్థల్లో సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ కార్పొరేషన్ లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలనీ కోరారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, కృష్ణ చారి, రమేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, రజక సంఘం వెంకటేష్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, శేరిలింగంపల్లి మండల్ బీసీ సంఘం అధ్యక్షులు మాధవరావు, గొల్ల ప్రసాద్ యాదవ్, వేణుగోపాల్, బీసీ సంఘం నాయకులు హాజరయ్యారు

## సీఎం రిలీఫ్ పాండును అందజేసిన
# ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గం లోని పలు మండలాల చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా శుక్రవారం పంపించేశారు. నియోజకవర్గంలోని కామారెడ్డి, దోమకొండ, బిబిపేట్, బిక్కనూర్, రాజంపేట, మాచారెడ్డి, పాల్వంచ మండలం సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ
# ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సం గ్వాన్ ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30 (అఖండ భూమి న్యూస్):** లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఫార్మీన్ బేగం ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి మార్క్ అవుట్ ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, కానీ రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. బేస్మెంట్ వరకు నిర్మించుకున్న వారికిన్లక్ రూపాయలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, దశల వారీగా నిర్మాణాలను బట్టి , పూర్తయిన ఇండ్లకు మొత్తం 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. వర్షకాలం ప్రారంభానికి ముందే మురికిం కాలువల లోని చెత్తను తొలగించాలని, వర్షం నీటికి అడ్డుగా ఉండకుండా సరిచేయాలని తెలిపారు. ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

## యర్రగొండపాలెం పలు
# ప్రదేశాల్లో తహశిల్దార్ విస్తృత తనిఖీలు



**యర్రగొండపాలెం మే 30 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలనే దృష్టితో యర్రగొండపాలెంలో తహశిల్దార్ డీ మంజునాథ రెడ్డి శుక్రవారం ఉదయం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ విధానాలను పకడ్బందిగా అమలు చేయడంలో భాగంగా పలు ప్రదేశాల్లో తనిఖీలు చేసి పలు సూచనలు చేశారు. ముందుగా ఓం సాయి బాలాజీ శృతి ఫిల్లింగ్ స్టేషన్ వద్ద తనిఖీలు చేపట్టి పెట్రోల్ పంపింగ్ పంపుల రీడింగ్లను పరిశీలించారు. పెట్రోల్, డీజిల్ నాణ్యతను స్థలంలోనే పరిశీలిస్తూ, అక్కడి వాహనదారులతో ముచ్చటించారు. అనంతరం బంక్ రికార్డులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వాహనదారులకు నాణ్యమైన ఇంధనం అందించాలంటూ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. కల్తీ ఇంధనం సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పెట్రోల్ ఇంక్లో గాలి మిషన్, మరుగు దొడ్లు మంచినీటి సదుపాయం వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తర్వాత ఆయన హెచ్పీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న గ్యాస్ సిలిండర్ల తూకం, రికార్డులను పరిశీలించారు. కస్టమర్లతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిలిండర్లలో నిబంధనల మేరకు పూర్తిగా గ్యాస్ ఉండాలని, అధిక ధరలు వసూలు చేసినా, తక్కువ గ్యాస్ ఉన్న సిలిండర్ ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతటితో ఆగకుండా యర్రగొండపాలెం పట్టణంలోని పలు రేషన్ షాపులను కూడా తనిఖీ చేశారు. షాపుల్లో స్టోక్ స్థితిని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి రేషన్ డీలర్లు స్వయంగా సరుకులను రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాల్సిన బాధ్యత ఉంటుందని తెలిపారు. పంపిణీ సమయాలను ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు నిర్ణయించారు. తూకాల్లో మోసం చేసినా, సరుకులను ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సేవలో పారదర్శకత కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ తనిఖీలో ఎన్ఫోర్సుమెంట్ దీటి రాధాకృష్ణ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డోర్ డెలివరీ వ్యానులను రద్దు చేసిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభని మర్యాదపూర్వకంగా కలిసిన రౌతులపూడి శంఖవరం మండల డీలర్లు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మే 30 (అఖండ భూమి న్యూస్):** రేషన్ డోర్ డెలివరీ వ్యానులను రద్దుచేసి రేషన్ డిపోలకు రేషన్ సరుకులు అమ్మే అవకాశం కల్పించినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలుపుతూ శంఖవరం రౌతులపూడి మండలాలకు చెందిన రేషన్ డీలర్లు అందరూ ఎమ్మెల్యే సత్య ప్రభను కలిసారు .. ప్రతిపాడు మండలం పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఇంటింటికి రేషన్ సరఫరా చేసే వాహనాలను రద్దు చేయడం ద్వారా వారికి ఉపాధి కల్పించిన కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారికి రేషన్ సేవలు సక్రమంగా అందేలా సహకరించాలని డీలర్లను కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల అధ్యక్షులు మరియు యూనియన్ సభ్యులతోపాటు మండలంలో వివిధ గ్రామాల చెందిన రేషన్ డీలర్లు అందరూ పాల్గొన్నారు

# పంద్రాగస్టులోపు సర్పంచ్ ఎన్నికలు?

ముందు ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. ఆ తర్వాత 'పంచాయతీ..

ఆ వెంటనే మున్సిపల్ ఎన్నికలు..

45 రోజుల పాటు వరుసగా ఎలక్షన్స్..

స్థానిక ఎన్నికల పూర్తికి ప్రభుత్వం కసరత్తు..

జూన్ చివరి లేదా జూలై తొలివారంలో ఎన్నికల షెడ్యూలు!

ఆ లోపే రైతు భరోసా కంప్లీట్ చేసేలా ప్లాన్..

పంద్రాగస్టులోపు సర్పంచ్ ఎన్నికలు?

ముందు ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. ఆ తర్వాత 'పంచాయతీ..

ఆ వెంటనే మున్సిపల్ ఎన్నికలు..

45 రోజుల పాటు వరుసగా ఎలక్షన్స్..

స్థానిక ఎన్నికల పూర్తికి ప్రభుత్వం కసరత్తు..

జూన్ చివరి లేదా జూలై తొలివారంలో ఎన్నికల షెడ్యూలు!

ఆ లోపే రైతు భరోసా కంప్లీట్ చేసేలా ప్లాన్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 15లోపు అన్ని రకాలైన స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ముందుగా పల్లె ప్రాంతాల్లో లోకల్ బాడీస్ ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలిసింది.ఈ ప్రక్రియ మొత్తం 45 రోజుల్లో పూర్తి చేసే విధంగా షెడ్యూలు తయారు చేస్తున్నట్లు అధికార వర్గాల్లో టాక్. షెడ్యూలు విడుదల చేసేలోపు పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను పూర్తి చేసేందుకు అధికారులు క్యాలెండర్ తయారు చేసే పనిలో అధికారులు బిజీగా ఉన్నట్లు తెలిసింది.

### ఒక్కో ఎన్నికకు వారం రోజుల గ్యాప్...

ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తున్నది. ఈ ఎన్నికలు ముగిసిన వారం రోజుల తర్వాత సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఓ వైపు సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో అటు ఇటుగా పరోక్ష పద్ధతిలో నిర్వహించే మండల, జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు పూర్తి చేసేం దుకు షెడ్యూలు తయారు చేస్తున్నట్టు టాక్. ఆ ఫలితాలు ప్రకటించిన వారం, 10 రోజుల తేడాతో 139 మున్సిపల్, 17 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ ప్రక్రియ మొత్తం 45 రోజుల్లో పూర్తి చేసి, అగస్టు 15లోపు కొత్త పాలకవర్గాలతో జెండా వందనం చేయించ డమే టార్గెట్ పెట్టుకున్నట్టు సెక్రెటేరియట్ వర్గాల్లో డిస్కషన్ జరుగుతున్నది.

### షెడ్యూలు లోపు రైతు భరోసా పూర్తి..

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసేలోపు రైతు భరోసా కింద పంట సాయం పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. యాసంగి సీజన్ రైతుభరోసా కింద కేవలం 4 ఎకరాలలోపు రైతులకు మాత్రమే చెల్లించారు. మిగతా రైతులు తమ అకౌంట్లో డబ్బులు ఎప్పుడు పడుతాయోనని ఎదురుచూస్తు న్నారు. దీనితో రైతు భరోసాను పూర్తిగా చెల్లించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. అలాగే.. ఈలోపు గ్రామ, పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమా లను పూర్తి చేసేందుకు క్యాలెండర్ రెడీ చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది.

### జూన్ చివరి లేదా జూలై తొలివారంలో షెడ్యూలు..

ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే సంప్రదింపులు మొదలుపెట్టినట్లు తెలుస్తున్నది. రిజర్వే షన్లు ఖరారు చేసేందుకు ఎన్ని రోజులు పడుతుంది? ఆ తర్వాత ఎన్ని రోజులకు ఎన్నికల షెడ్యూలు విడుదల చేయొచ్చు? ఒక ఎన్నికకు మరో ఎన్నికకు మధ్య ఎన్ని రోజుల సమయం కావాలి? అనే అంశాలపై చర్చ జరుగుతున్నది. ముందుగా బీసీ డెడికేషన్ కమిషన్ సిఫారసుల మేరకు పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు రిజర్వేషన్లను ఖరారు చేసి గెజిట్ విడుదల చేయాలి. ఈ ప్రక్రియను జూన్ మూడో వారంలో పూర్తి చేయాలని ప్రాథమికంగా నిర్ణయం తీసు కున్నట్టు ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే జూన్ చివరన లేదా జూలై ఫస్ట్ వీక్ లో ఎన్నికలు షెడ్యూలు ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సైతం రెడీగా ఉన్నట్టు తెలుస్తున్నది.

ఆగస్టు 15లోపు అన్ని రకాలైన స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ముందుగా పల్లె ప్రాంతాల్లో లోకల్ బాడీస్ ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలిసింది.ఈ ప్రక్రియ మొత్తం 45 రోజుల్లో పూర్తి చేసే విధంగా షెడ్యూలు తయారు చేస్తున్నట్లు అధికార వర్గాల్లో టాక్. షెడ్యూలు విడుదల చేసేలోపు పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను పూర్తి చేసేందుకు అధికారులు క్యాలెండర్ తయారు చేసే పనిలో అధికారులు బిజీగా ఉన్నట్లు తెలిసింది.

ఒక్కో ఎన్నికకు వారం రోజుల గ్యాప్...

ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తున్నది. ఈ ఎన్నికలు ముగిసిన వారం రోజుల తర్వాత సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఓ వైపు సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో అటు ఇటుగా పరోక్ష పద్ధతిలో నిర్వహించే మండల, జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు పూర్తి చేసేం దుకు షెడ్యూలు తయారు చేస్తున్నట్టు టాక్. ఆ ఫలితాలు ప్రకటించిన వారం, 10 రోజుల తేడాతో 139 మున్సిపల్, 17 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ ప్రక్రియ మొత్తం 45 రోజుల్లో పూర్తి చేసి, అగస్టు 15లోపు కొత్త పాలకవర్గాలతో జెండా వందనం చేయించ డమే టార్గెట్ పెట్టుకున్నట్టు సెక్రెటేరియట్ వర్గాల్లో డిస్కషన్ జరుగుతున్నది.

షెడ్యూలు లోపు రైతు భరోసా పూర్తి..





స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసేలోపు రైతు భరోసా కింద పంట సాయం పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. యాసంగి సీజన్ రైతుభరోసా కింద కేవలం 4 ఎకరాలలోపు రైతులకు మాత్రమే చెల్లించారు. మిగతా రైతులు తమ అకౌంట్లో డబ్బులు ఎప్పుడు పడుతాయోనని ఎదురుచూస్తు న్నారు. దీనితో రైతు భరోసాను పూర్తిగా చెల్లించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. అలాగే.. ఈలోపు గ్రామ, పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమా లను పూర్తి చేసేందుకు క్యాలెండర్ రెడీ చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది.

జూన్ చివరి లేదా జూలై తొలివారంలో షెడ్యూలు..

ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే సంప్రదింపులు మొదలుపెట్టినట్లు తెలుస్తున్నది. రిజర్వే షన్లు ఖరారు చేసేందుకు ఎన్ని రోజులు పడుతుంది? ఆ తర్వాత ఎన్ని రోజులకు ఎన్నికల షెడ్యూలు విడుదల చేయొచ్చు? ఒక ఎన్నికకు మరో ఎన్నికకు మధ్య ఎన్ని రోజుల సమయం కావాలి? అనే అంశాలపై చర్చ జరుగుతున్నది. ముందుగా బీసీ డెడికేషన్ కమిషన్ సిఫారసుల మేరకు పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలు రిజర్వేషన్లను ఖరారు చేసి గెజిట్ విడుదల చేయాలి. ఈ ప్రక్రియను జూన్ మూడో వారంలో పూర్తి చేయాలని ప్రాథమికంగా నిర్ణయం తీసు కున్నట్టు ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే జూన్ చివరన లేదా జూలై ఫస్ట్ వీక్ లో ఎన్నికలు షెడ్యూలు ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సైతం రెడీగా ఉన్నట్టు తెలుస్తున్నది.

# ఈ రోజే చొప్పెల్ల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహప్రతిష్ట,భారీ అన్నసమారాధన






**ఆలమూరు, మే 30 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈ రోజు శనివారం ఉదయం గం.8.12 నిమిషాలకు అత్యంత ఘనంగా జరుగును.శతాబ్దాల నాటి ఆలయం శిధిలావస్థకు చేరడంతో నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు సంకల్పించారు.సుమారు కోటి ఇరవై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో దాతలు ఇచ్చిన విరాళాలతో అత్యంత వైభవంగా ఘనంగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం జరిగినది.2023 డిసెంబర్ 25 న శంకుస్థాపన చేసి అత్యంత వేగంగా ఎంతో సుందరంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడలేని విధంగా అత్యంత భారీ ఆలయాన్ని నిర్మించడం గొప్ప విశేషం.ఎత్తైన ప్రాంతంలో అద్భుతమైన ఆలయాన్ని తీర్చిదిద్దారు.కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామానికి చెందిన శిల్పి పెద్దింశెట్టి వీరబాబు బృందం నెలలు తరబడి ఎన్నో అద్భుత కళాఖండాలతో తీర్చిదిద్దారు. ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా ఈ ఆలయ నిర్మాణంలో శిల్పి తన కళా నైపుణ్యాన్ని అణువణువు ప్రదర్శించారు.ఎన్నో కళాఖండాలు అబ్బురపరుస్తున్నాయి.గ్రామ ప్రధాన కూడలిలో ఉండే ఈ ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. సాధారణంగా గ్రామ దేవత ఆలయాలు గ్రామ శివారులో కనిపిస్తుంటాయి.అయితే ఈ గ్రామ విస్తరించినందు వల్లో ఏమో కానీ ఇప్పుడు గ్రామ ప్రధాన జంక్షన్ లో దేదీప్యమానంగా ఈ ఆలయం భక్తులకు దర్శనమిస్తుంది.గత నాలుగురోజులుగా జరిగిన హోమ కార్యక్రమాలు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగినవి.గ్రామంలో వేదమంత్రాలు మారుమ్రోగుతున్నాయి. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కోసం సువర్ణ, యంత్ర, బింబ, సింహవాహన, పోతురాజు, బలిపీఠం, శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ఈ రోజు శనివారంతో ముగుస్తాయి. ఇందు కోసం శైవాగమ రాజహంస, రత్న బిరుదాంకితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి కాశీ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ కాళ్ళకూరి రవితేజ శర్మ బ్రహ్మత్వంలో ఇతర శైవాగమ పండితులచే ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల కోసం విశిష్ట పూజాదికాలు జరిపిస్తున్నట్లు వారు తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అనంతరం ఈ రోజు అతి భారీ ఎత్తున సుమారు 25 వేలమందికి అన్న సమారాధన ఏర్పాట్లు చేసినారు. ఈ రోజు రాత్రి రంగరంగ వైభవంగా జాతర నిర్వహణకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఆలయ ఉత్సవ కమిటీ వారు తెలిపారు.ఇదిలా ఉండగా ఈ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు సందర్భంగా చొప్పెల్ల గ్రామానికి చెందిన ఇరవై మంది భక్తులు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మాలలు ఈ నెల 22 న ధరించి దీక్షతో ఈ వేడుకలు చేస్తుండటం విశేషం.

## గురిజేపల్లి గ్రామలో కేంద్ర
# క్వాలిటి అధికారుల బృందం పర్యటన



**యర్రగొండపాలెం మే 30 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని గురిజేపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం కేంద్ర క్వాలిటి అధికారుల బృందం పర్యటించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న ఫారం ఫౌండ్లను పరిశీలించారు. గ్రామాభివృద్ధి పనులను సమీక్షించారు. న్యూఢిల్లీ నుండి ప్రత్యేకంగా వచ్చిన జల జీవన్ మిషన్కు చెందిన కేంద్ర నోడల్ అధికారి వాగీష్ తివారీ, టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ దినేష్ కుమార్లు, జిల్లా డ్వామా పీడీ జి జోసఫ్ కుమార్ తో కలిసి పర్యటించారు. అధికారులు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వ్యవసాయ గొట్టు పనులు, డ్రైనేజ్ఎ నిర్మాణాలు, సెప్టిక్ ట్యాంక్ పనులు, గ్రామం లో నీటి సరఫరా పథకాలు, పల్లె ప్రకృతి వనం స్థితిగతులు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యతను దగ్గరుండి పరిశీలించడంతో పాటు పనిలో పాల్గొన్న ఉపాధి కూలీలతో మాట్లాడి వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. గ్రామస్థులు అధికారులు వారి గ్రామానికి వచ్చి పరిశీలన నిర్వహించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా గ్రామీణ అభివృద్ధిలో పారదర్శకత, నాణ్యతా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జల జీవన్ మిషన్కు చెందిన కేంద్ర నోడల్ అధికారి వాగీష్ తివారీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ఉద్దేశ్యాలు, సమర్థవంతమైన అమలుతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ భారత్ను అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ సీనియర్ ఇంజనీర్ డి బాల శంకరరావు, ఏపీడీ నిర్మలాదేవి, ఎండిపివో బండారు. శ్రీనివాసులు, ఏపీవోలు నాగేశ్వరరావు, శైలజతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలపై ప్రత్యేక చొరవ చూపించాలి

జిల్లా డ్వామా పీడీ జి జోసఫ్ కుమార్



**యర్రగొండపాలెం మే 30 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి ఇలాకాలో గల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న ఫారెస్టు నర్సరీని జిల్లా డ్వామా పీడీ జి జోసఫ్ కుమార్ సందర్శించారు. శుక్రవారం ఆయన ఉపాధి సిబ్బందితో కలిసి నర్సరీని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నర్సరీలో ఉన్న వివిధ రకాల మొక్కలను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెరుగుదలకు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. నర్సరీలో పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షం కురిసిన సమయంలో మొక్కలు ఉరకలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెరిగిన మొక్కలను ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాల వారు కావాలని ఇండెంట్ పెడితే వాటిని పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారుల అనుమతితోనే పంపిణీ చేయాలే తప్పా సొంతంగా మొక్కలను ఎవరికి పంపిణీ చేయకూడదని చెప్పారు. నర్సరీలో మొక్కలు పచ్చగా, ఏపుగా పెరగడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నిర్మలాదేవి, ఎండిపివో బండారు శ్రీనివాసులు, ఏపీవోలు నాగేశ్వరరావు, శైలజతో పాటు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

అఖండ భూమి



# తాగునీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ తొలగింపు






## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూల్ కార్పొరేషన్ మే 30 (అఖండ భూమి న్యూస్):** నగరంలో తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య కొళాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, ధర్మపేట, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రకాశ్ నగర్ నందు మున్సిపల్ తాగునీటితో కొందరు రహదారులను శుభ్రం చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం



చేశారు. తక్షణమే సంబంధిత గృహాల ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిఈఈ మనోహర్ రెడ్డి తాగునీటిని వృథా చేస్తున్న ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించారు. అదేవిధంగా కమిషనర్ పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రిల్లోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రత పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, అయితే దీనిని కొందరు ఇంటి అవసరాలకు వినియోగించుకోకుండా, వాహనాలను, రహదారులను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్‌లకు వాడడం మంచిది కాదన్నారు. ఇది ఏమాత్రం సబబు కాదని, వాటికి ఇతర నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో వేసవి తీవ్రత ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు నీటిని అందించిన దాఖలాలు సైతం ఉన్నాయన్నారు. ఇప్పటికి కొన్ని కాలనీలకు ప్రతిరోజూ నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, దీనిని కొందరు గ్రహించకపోవడం




బాధాకరమన్నారు. నీళ్ళు ప్రాణాధారమని, వాటిని వృథా చేస్తే భావితరాలకు కన్నీరే మిగులుతాయన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తాగునీటిని వాహనాలు, రహదారుల శుభ్రత, గార్డెనింగ్‌లకు వినియోగించరాదని పేర్కొన్నారు. ట్యాబ్‌లను ఓపేన్ చేసి వదిలేయడం, ఇంటి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఓవర్ ఫ్లో చేసి నీటిని దుర్వినియోగం పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ట్యాబ్ కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి




## ఆసుపత్రిలో అదనపు పార్కింగ్ స్థలాలను గుర్తించండి

## ఆసుపత్రిలోని అంతర్గత రోడ్లను మెరుగుపరచండి

## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్.

**కర్నూలు అర్బన్ మే 30 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులు, ఇతర అధికారులను ఆదేశించారు. స్టేట్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధిపై ప్రభుత్వ సర్వజన వైద్యశాల అధికారులు, మున్సిపల్, హార్టికల్చర్, తదితర అధికారులతో మంత్రి టి.జి.భరత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి మరియు ప్రజలకు సేవలను అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి యొక్క అన్ని సమస్యలను తెలియజేసినట్లయితే వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, రోగులు మరియు పేషెంట్ అటెండెంట్లు మరియు ఆసుపత్రికి వచ్చే ప్రజల కోసం గుర్తించబడిన పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. అత్యవసర ప్రాంతాల నుండి వార్డులకు ఇతర క్లిష్టమైన ప్రాంతాలకు ట్రాలీలు, వీల్‌చైర్‌ల కదలిక కోసం ప్రత్యేకంగా అంతర్గత రోడ్లను మెరుగుపరచడానికి సూచనలు జారీ చేశారు. ఆసుపత్రిలోకి రావడానికి 2వ గేట్‌ను తెరవడానికి, దానిని త్వరలో అందుబాటులోకి తీసుకురావడానికి, వాహనాలు మరియు రోగుల స్వేచ్ఛా ప్రవాహానికి లోపలికి మరియు బయటికి ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో అన్ని కెమెరాలు పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడానికి మరియు క్లిష్టమైన ప్రాంతాలలో అవసరమైతే కొనుగోలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ స్కాన్ యంత్రాలను ఉపయోగించుకోవాలని, అన్ని ఐసీయూలు, ఓటీలు వెంటిలేటర్లు వంటి క్లిష్టమైన పరికరాలలో /జనరేటర్/ఇన్వర్టర్ సౌకర్యం/కనెక్షన్ ఉండేలా చూడాలని అన్నారు. సీఎంఎస్ మోడ్‌లో విద్యుత్ పరికరాలు, ఏసీలు, జనరేటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో మరిన్ని విద్యుత్ పరికరాల నిర్వహణ ఉన్నందున వెంటనే ఏఈని నియమించాలని జెడ్పీ సీఈఓ, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈతో మాట్లాడి ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో ఆసుపత్రిలో ప్రాధాన్యతా ప్రాతిపదికన ఆక్సిజన్ పైపులైన్ల నిర్వహణను నిర్ధారించాలని, ఏదైనా లీకేజీ నోటీసు ఉంటే సరిదిద్దడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం.సి.హెచ్ బ్లాక్‌లో కఠినమైన సందర్శకుల విధానాన్ని ప్రారంభించాలన్నారు. సాధారణ మరియు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ యొక్క కఠినమైన వ్యర్థాల నిర్వహణ సరిగ్గా చేయాలన్నారు. ఆసుపత్రిలో అగ్నిమాపక భద్రతా పరికరాలు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవడానికి మరియు జిల్లా అగ్నిమాపక అధికారితో గ్యాప్ విశ్లేషణ తీసుకోవడానికి మరియు ఛార్జీల భద్రతపై అన్ని భద్రతా సిబ్బందికి శిక్షణ పొందేలా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్లోని లేఔట్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆర్టికల్చర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి డిజిటలైజేషన్ ఓపీ, ఐపీ, ఫార్మసీ, డయాగ్నోసిస్ మరియు డిశ్చార్జ్ సారాంశం వంటి ఆసుపత్రి డిజిటలైజేషన్‌ను మెరుగుపరచడానికి మరియు అధునాతన సాఫ్ట్‌వేర్‌లను స్వీకరించడం ద్వారా సంవత్సరం చివరి నాటికి దానిని పూర్తిగా కాగితరహితంగా మార్చాలన్నారు, ఏదైనా పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వ్యర్థ ఇనుప స్క్రాప్‌ను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, ఆర్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్





**కర్నూలు టౌన్ మే 30 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ నెల 21 నుండి నెల రోజుల పాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి యోగాంధ్ర - 2025, పీఎం సూర్య ఘర్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈ నెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు అంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు. విశాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు.ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క థీమ్ తో 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికేట్ చేయడం జరిగిందని, ఆ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుపరచాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలు వేగవంతం చేయాలని సిఎస్ ఆదేశించారు.. వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లను ఆదేశించారు.. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన సదస్సు"







**కర్నూలు న్యాయవిభాగం మే 30 (అఖండ భూమి న్యూస్):** గౌరవ స్టేట్ లీగల్ సర్వీసెస్, అమరావతి వారి ఆదేశాల మేరకు శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "బాల్య వివాహ నిరోధక చట్టం " పై పురోహితులకు, పాస్టర్స్ కు, గవర్నమెంట్ కాజి లకు, టెంపుల్స్ ఏ. ఓ. లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు లో జడ్జి గారు మాట్లాడుతు ఎవరైనా గాని బాల్య వివాహాలు చేయమని మీ దగ్గరికి వస్తే మీరు సంబధిత శాఖ లకు గాని 15100 టోల్ ఫ్రీ నంబర్ కు గాని తెలియ జె స్తే వెంటనే ఆ వివాహాన్ని అపి వేస్తామని తెలిపారు. అలాగే కొత్త చట్టాల ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారికి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష కలదని తెలిపారు. ఐసీడీస్ ఆఫీసర్ శారద మాట్టాడుతూ ప్రతి గ్రామములో గ్రామ కమిటీ లు కలవని వారికి బాల్య వివాహ లపై సమాచారం యిస్తే వెంటనే వారు ఆ వివాహన్ని అపి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేస్తారని తెలిపారు. కర్నూలు సీడీపీఓ అనురాధ మాట్టాడుతూ అంగన్వాడీ వర్కర్స్ ఎవరికైనా బాల్య వివాహ లపై సమాచారం తెలిస్తే వెంటనే మహిళ పోలీసు లకు మరియు ఐసీడీస్ ఆఫీసర్ లకు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉమాదేవి మాట్లడుతూ చిన్న పిల్లలకు వివాహాలు చేయడం వలన వచ్చే అనారోగ్య సమస్య లను గురించి వివరించారు. మహిళా పోలీస్ యస్. ఐ. కిరణ్ మాట్టాడుతూ బాల్య వివాహలు చేసిన వారికి మరియు చేయించిన వారికి కఠిన శిక్షలు కలవని తెలిపారు. ఆనంతరం బాల్య వివాహ నిరోధక చట్టం పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సదస్సు లో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ మరియు టెంపుల్ ఈవోస్,కర్నూలు నగర బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు సందే చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు కంచు గంటల శ్యాంసుందర్, గవర్నమెంట్ ఖాజీ మౌలానా సయ్యద్ అక్బర్ పాహషా రషది,పాస్టర్ కృపాదానం రాజు, అంగన్వాడి కార్యకర్తలుపాల్గొన్నారు.

# 79 కేజీల గంజాయి తో వ్యక్తి అరెస్టు

## కొయ్యూరుఎస్ ఐ "కిషోర్ వర్మ."



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 30 (అఖండ భూమి న్యూస్):** మండల శివారు లో కారులో గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఒక వ్యక్తినీ అరెస్టు చేసి ఆతని నుంచి 79.47 కేజీల గంజాయని స్వాధీనం చేసుకున్నట్లుకొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు కొయ్యూరు మండలంలోని మునకలపాడు శివారు నుంచి శుక్రవారం సాయింత్రం వేళలో గంజాయి అక్రమంగా తరలిస్తారనీ సమాచారం ఉందని ఎస్ ఐ తెలిపారు. దీంతో ఆయా ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా అన్నమయ్య జిల్లా, పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు ఒరిస్సా నుండీ కారులో బెంగుళూరు కు గంజాయి తరలిస్తూ పట్టుబడినట్టు ఎస్ ఐ తెలిపారు. దీంతో ముద్దయి నీ అరెస్టు చేసి కారు, గంజాయి నీ స్వాధీన పరచుకున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 3,97,350 రూపాయిలు ఉంటుందన్నారు. అతని పై కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## తహశిల్దార్ డి మంజునాథరెడ్డి



**యర్రగొండపాలెం మే 30 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పంచాయితీ పరిధిలోని పై కొత్తపల్లి గ్రామంలో 14 సంవత్సరాలు గల బాలికకు బాల్యవివాహం చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధపడ్డారు. విషయం తెలుసుకున్న సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం తహశిల్దార్ డి మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ, మహిళా పోలీస్, ఆశా వర్కర్ అందరూ కలిసి ఆ బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చిన్న వయస్సులో వివాహం చేస్తే వచ్చే ఆరోగ్య సమస్యలను తెలిపారు. 18 సంవత్సరాలు నిండే వరకు బాలికను చక్కగా చదివించాలన్నారు. కౌన్సిలింగ్ అనంతరం బాల్య వివాహాన్ని నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ మందా మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పట్టణం రెగ్యులర్ గ్రామపంచాయతీ సెక్రటరీ నియమించాలి సిపిఐ



**వెల్దుర్తి / కర్నూలు మే 30 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పట్టణ సమస్యలు సమస్యలు ఎక్కడ ఉన్న సమస్యలు అక్కడే ఉన్నంగా ఇన్చార్జి నియమించిన కూడా గ్రామ సెక్రెటరీ పనిచేయకపోవడం చాలా బాధాకరమన్నారు 5 వ వార్డుకు 10 రోజుల నుంచి త్రాగునీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణ సమస్యలు రెగ్యులర్ ఇన్చార్జి సరిగ్గా లేకపోవడం వలన ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా సమస్యలు ఉన్నాయని వారన్నారు వెల్దుర్తి పట్టణంలోని గ్రామపంచాయతీ ఆఫీస్ లో రోజురోజుకు అవినీతి మాయమైతుందని వారన్నారు తక్షణమే జిల్లా అధికారులు స్పందించి రెగ్యులర్ సెక్రెటరీ నియమించాలని చారు వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గిరి. చిన్నమాదులు. డి.రాజు. తదితరులు పాల్గొన్నారు

# నేడు సమస్యలపై పరిష్కార వేదిక







**నంద్యాల కార్పొరేషన్ మే 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో రేపు జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీధి కుక్కల సహిత విహారం గురించి. దోమల గురించి. లేవనెత్తి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ కౌన్సిలర్లకు తెలియజేశారు విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ నాయకులు రవి పాల్గొన్నారు అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో వీధి కుక్కలు పిచ్చి కుక్కలు సైర విహారం చేస్తూ పిల్లలను వృద్ధులను మహిళలను విచక్షణారహితంగా కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు ఈమధ్య బేతంచర్ల లో ఒక పిల్లవాడిని వీధి కుక్కలు చీల్చి చంపడం జరిగింది మన నంద్యాల పట్టణంలో అనేకమార్లు అనేక సంవత్సరాలుగా అన్ని వార్డులలో పిల్లలను మహిళలను విచక్షణారహితంగా కరవడం వారు ప్రభుత్వ హాస్పిటల్ లో చేరి చికిత్స చేయించుకోవడం జరిగింది అయినా ఈ సమస్యపై అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు వీధి కుక్కల పిచ్చికుక్కల గురించి ఎన్నిసార్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి కలెక్టర్ గారికి మెమొరాండాలు ఇచ్చిన ఫలితం లేదు అదేవిధంగా పట్టణంలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది పట్టణ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పుడు వర్షాలు మొదలైనవి దోమల వల్ల ప్రజలకు డెంగు .మలేరియా. వంటి సీజన్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉంది కనుక ఈ సమస్యలపై రేపు మున్సిపాలిటీలో జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణములో ఉన్న వార్డు కౌన్సిలర్లు అందరూ ఈ సమస్యలపై మాట్లాడాలని సిపిఐ పట్టణ సమితిగా కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం

# " నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమం"

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

## కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో ముమ్మరంగా సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు.




**కర్నూలు క్రైమ్ మే 30 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ నూతనంగా శ్రీకారం చుట్టిన " నేను సైబర్ స్మార్ట్ " కార్యక్రమం పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకూడదని లఘు చిత్రాలతో పట్టణాలు, గ్రామాలలోని ప్రధాన కూడలిలో ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన ఒక గంట లోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ %cybercrime.gov.in% లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీసు స్టేషన్ పరిధులలో మొత్తం " నేను సైబర్ స్మార్ట్ "అవగాహన కార్యక్రమాలు 1680 నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో 1,28,068 మంది ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు.

## నక్కతోక తొక్కిన డ్రాగన్ కంట్రీ.. బయటపడ్డ వెయ్యి టన్నుల బంగారం కొండ.. లెక్కలు చూస్తే



చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది.చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద గోల్డ్?సరఫరాదారుగా ఉన్న చైనాకు మరో జాక్?పాట్ తగిలినట్లైంది. భూమి లోపల 2 కిలోమీటర్ల లోతులో దీన్ని గుర్తించారు. డ్రిల్?చేసిన అనేక రాళ్లను పరిశీలిస్తే బంగారం ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. ఒకే చోట 1000 టన్నులు ఉందని చెబుతున్నారు. పైగా.. ఈ బంగారం ప్యూర్ క్వాలిటీతో ఉంది అంటున్నారు. ఇందులో నిజం ఉండోచ్చు. ఎందుకంటే.. బంగారం మిగతా లోహాలతో కలవదు. విడిగానే ఉంటుంది. అది దాని ప్రత్యేక లక్షణం. అందువల్ల భూమిలో బంగారం దొరికితే, అది ప్యూర్ గానే ఉంటుంది. ఈ బంగారం విలువ రూ.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు అతిపెద్ద బంగారు గని రికార్డు సౌత్?ఆఫ్రికాలోని 'సౌత్? డీప్? మైన్'? పేరు మీద ఉంది. ఈ గనిలో 930 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. చైనాలో గుర్తించిన మైన్?ఈ రికార్డును బద్దలుగొట్టింది. ఓ అంచనా ప్రకారం.. 3 కిలోమీటర్ల పరిధిలో ఈ బంగారం ఉందట. ఏ దేశానికైనా బంగారం అతిపెద్ద శక్తిగా పరిగణిస్తారు. ఒక దేశం ఎంత బంగారం కలిగి ఉంటే అంత శక్తివంతంగా ఉంటుంది. ఇప్పటికే చైనా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే.. ప్రపంచం గోల్డ్ మార్కెట్ డ్రాగన్ కంట్రీ శాసించడం ఖాయమని మార్కెట్ నిపుణుల అంచనా. ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. చైనాలో కనిపించిన ఈ బంగారాన్ని ఎప్పటి లోగా వెలికి తీస్తారో చెప్పలేదు. అయితే.. ఇది అంత ఈజీగా అయ్యే పని మాత్రం కాదు. 2 కిలోమీటర్ల లోతు నుంచి బంగారాన్ని పైకి తేవాలంటే.. సంవత్సరాలు పడుగుతోంది. పైగా భారీ ఖర్చు అవుతోంది.

# మీరు ఎవరికైనా చెక్కు ఇస్తున్నారా?

# ఈ తప్పులు అస్సలు చేయకండి.. కొత్త నిబంధనలు!

అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.. చెక్ బౌన్స్‌కు సంబంధించిన విషయాలను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881లో పెద్ద మార్పులు చేసింది. ఇవి ఏప్రిల్ 1, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పులు మోసాలను నిరోధించడం, చెల్లింపు వ్యవస్థను పారదర్శకంగా చేయడం, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మార్పులు, ప్రజలపై వాటి ప్రభావం గురించి తెలుసుకుందాం. కొత్త చట్టం ప్రకారం.. చెక్ బౌన్స్ కేసులలో దోషికి ఇప్పుడు మునుపటి కంటే కఠినంగా శిక్ష ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 138 ప్రకారం.. చెక్కు బౌన్స్ అయితే, నిందితుడికి రెండేళ్ల వరకు జైలు శిక్ష, చెక్కు మొత్తానికి రెండింతలు జరిమానా విధించవచ్చు.

**ఏటీఎంలో బటన్ రెండు సార్లు నొక్కితే పిన్ దొంగతనాన్ని నివారించవచ్చా?**

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ యాప్‌ను ఆన్‌లో ఉంచండి.. చలాన్ పడదు!

ఇలా చేస్తే మీ మొబైల్ వర్షంలో ఎంత తడిసినా ఎలాంటి సమస్య ఉండదు!

ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు..

బటన్ 2 సార్లు నొక్కితే %ూ×చీ% దొంగతనాన్ని నివారించవచ్చా

దీనితో పాటు కోర్టులో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసుల విచారణ కూడా గతంలో కంటే వేగంగా జరుగుతుంది. ఇలాంటి కేసులను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను కూడా అమలు చేసింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసులను



విచారించిన తర్వాత నిర్ణయాలు కూడా త్వరగా తీసుకుంటున్నారు. గతంలో చెక్కు బౌన్స్ అయిన నెలలోపు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయాల్సి ఉండేది. ఇప్పుడు దానిని మూడు నెలలకు పొడిగించారు. అంటే ఫిర్యాదుదారుడు తన పక్షాన్ని ప్రదర్శించడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. దీనితో పాటు, ఇప్పుడు చెక్ బౌన్స్‌కు సంబంధించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. అలాగే డిజిటల్ ఆధారాలు కూడా గుర్తిస్తారు. దీనివల్ల ఫిర్యాదు చేయడం సులభం అవుతుంది. అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.

**ఇలా మిమ్మల్ని మీరు కాపాడుకోండి:**

చెక్ బౌన్స్ కాకుండా ఉండటానికి మీ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోండి.

చెక్కుపై తేదీ, గ్రహీత పేరును సరిగ్గా పూరించండి.

మంచి నాణ్యత పెన్నును ఉపయోగించండి.

మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండండి.

# పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన

# గడువులోపు అనుమతులు మంజూరు చేయాలి



టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు వేగవంతం కావాలి

ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు కలెక్టరేట్ మే 30 (అఖండ భూమి న్యూస్):** పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 09 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ ఈ ఈ ని ఆదేశించారు.. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ ఆరా తీశారు..ల్యాండ్ లెవెలింగ్, ముళ్ళ పొదల తొలగింపు పూర్తయిందని, సోమవారం మెటీరియల్ వస్తోందని ఏపీఎంఐపీ పిడి కలెక్టర్ కు వివరించారు. ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు దేవనకొండ మండలం ఈదుల దేవర బండ గ్రామంలో 10 ఎకరాలను కేటాయించడం జరిగిందని, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఇందులో %మీవీజు% పార్కు ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందుకు సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. బనవాసి టెక్స్టైల్ పార్కు లో త్వరితగతిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు..అలాగే మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జిఎం ను ఆదేశించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కి నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు ఎంత వరకు వచ్చాయని ఏపీఐఐసీ జడ్ఎం ను అడిగి తెలుసుకున్నారు.. 70 శాతం పూర్తి అయ్యాయని జడ్ఎం కలెక్టర్ కు వివరించారు.. జూలై లోపు పైప్ లైన్ నిర్మాణపు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు...దూపాడు - బేతంచెర్ల రైల్వే లైన్ ఏర్పాట్లు భూసేకరణ చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. రైల్వే లైన్, నీటి పైప్ లైన్, ఎయిర్ పోర్టు లు పరిశ్రమలకు కనెక్ట్ అయితే అభివృద్ధి వేగవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.. జైరాజ్ ఇస్పాత్, జియో మైసూర్, గ్రీన్ కో తదితర కంపెనీ ల ద్వారా స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి వారితో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..



పీఎం విశ్వకర్మ పథ కానికి సంబంధించి 2135 దరఖాస్తులను ప్రభుత్వానికి పంపడం జరిగిందని, వీటి మంజూరు ప్రగతికి సంబంధించి చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జిఎం ను ఆదేశించారు..కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నీటి సరఫరాకు సంబంధించి ఎస్టిమేట్స్ వేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..

**రూ.1.61 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం**

పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లైయిమ్ లకు రూ.1.61 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 17 క్లైయిమ్స్ కు రూ. 1,57,50,166/- , వడ్డీ రాయితీ కింద ఒక క్లైయిమ్ కు రూ. 13,813/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద ఒక క్లైయిమ్ కు సంబంధించి రూ 36,663/-, సేల్స్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ క్రింద 5 క్లైయిమ్స్ కు సంబంధించి రూ.3,35,265/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీ లకు 7, ఎస్సీ లకు 15, ఎస్ టి లకు 2 మొత్తంగా 24 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీ ఎంఐపీ పిడి ఉమా దేవి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టాటా కెమికల్స్‌కు చంద్రశేఖరన్ రాజీనామా.. కారణం ఏంటో తెలుసా?




టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ ఛైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ అనేది టాటా గ్రూప్ నియంత్రణ సంస్థ టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్ బోర్డు డైరెక్టర్, ఛైర్మన్ పదవి నుంచి వైదొలిగారు. ఆయన మే 29న ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. తన ఇతర బాధ్యతలను పేర్కొంటూ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్‌లో ఉన్నత పదవికి రాజీనామా చేశారు. కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆయన రాజీనామాను ధృవీకరించింది. "నా ప్రస్తుత, భవిష్యత్తు బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నాను." టాటా కెమికల్స్ బోర్డు ఛైర్మన్‌గా నియమితుడవడం నా అదృష్టం. "నా పదవీకాలంలో నాకు లభించిన మద్దతు, భాగస్వామ్యానికి నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని ఎన్ చంద్రశేఖరన్ బోర్డుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

**ఏటీఎంలో బటన్ రెండు సార్లు నొక్కితే పిన్ దొంగతనాన్ని నివారించవచ్చా?**

**టాటా కెమికల్స్ కొత్త ఛైర్మన్‌గా ఎస్ పద్మనాభన్:**

ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేయడంతో టాటా కెమికల్స్ కొత్త ఛైర్మన్‌గా ఎస్ పద్మనాభన్ నియమితులయ్యారు. మే 29 చంద్రశేఖరన్ చివరి పని దినం. మే 30 నుండి కొత్త ఛైర్మన్‌గా ఎస్. పద్మనాభన్ బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం టాటా కెమికల్స్ డైరెక్టర్ల బోర్డు సభ్యుడిగా ఉన్న ఎస్. పద్మనాభన్ మే 30న బోర్డు ఛైర్మన్ అవుతారు. ఆయన టాటా కెమికల్స్ ఛైర్మన్ అవుతారు. మే 28 నుండి అమల్లోకి వచ్చేలా మోదన్ సాహా నియామకాన్ని కంపెనీ ఆమోదించింది. టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ ఛైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ అనేది టాటా గ్రూప్ నియంత్రణ సంస్థ. ఇది చాలా విస్తృతమైన వ్యాపారాలను కలిగి ఉంది. దీని అర్థం ఎన్ చంద్రశేఖరన్ మొత్తం టాటా గ్రూప్ కంపెనీలను నిర్వహించే స్థితిలో ఉన్నాడు. ఆయన 2017 నుండి ఆ ముఖ్యమైన పదవిలో ఉండటం నిజంగా గొప్ప విషయం.

## ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు.. అద్భుతమైన ప్రభుత్వ స్కీమ్!



దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి.. గత 8-10 నెలలుగా స్టాక్ మార్కెట్ ఒడిదుడుకుల్లో ఉంది. ఈ కారణంగా చాలా మంది స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడానికి దూరంగా ఉన్నారు. వారి డబ్బు 100 శాతం సురక్షితంగా ఉన్న ప్రదేశాల కోసం చూస్తున్నారు. మీకు ప్రభుత్వం అటువంటి జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు కొన్ని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సేకరించవచ్చు. దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి 7.7% రేటుతో వడ్డీని అందిస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80% కింద రావడంతో డిపాజిటర్లకు పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయి. పథకంలో పెట్టుబడికి గరిష్ట పరిమితి లేదు. కానీ పాత పన్ను విధానం ప్రకారం.. రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడిపై మాత్రమే పన్ను ప్రయోజనం లభిస్తుంది. అయితే %చీూజ% నుండి వచ్చే వడ్డీపై "ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం" అనే శీర్షిక కింద పన్ను విధిస్తారు. మొత్తం మీద పథకం పెట్టుబడి, పన్ను ఆదా అనే ద్వంద్వ ప్రయోజనంతో వస్తుంది. ఇండియా పోస్ట్ ప్రకారం.. పథకం 5 సంవత్సరాల కాలానికి 7.7% వార్షిక చక్రవడ్డీని అందిస్తుంది. మీరు 5 సంవత్సరాల తర్వాత కూడా పెట్టుబడిని కొనసాగించాలనుకుంటే పోస్టాఫీసు ద్వారా మీకు కొత్త సర్టిఫికేట్ అందిస్తారు.

**మీరు లో ఎంత పెట్టుబడి పెట్టవచ్చు?**

మీరు పథకంలో రూ. 100, రూ. 500, రూ. 1000, రూ. 5000, రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చు. ప్రభుత్వ పథకంలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఎటువంటి పరిమితి లేదు. 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సృష్టించడం గురించి సమాచారం తెలుసుకుందాం.

## వివాహ వేడుకలలో టిడిపి ప్రతినిధులు



**వెల్దుర్తి మే 30 (అఖండ భూమి)** : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు జరుగుతున్న వివాహ వేడుకలలో టిడిపి ప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వెల్దుర్తి పట్టణానికి చెందిన పౌలు రెండవ కుమారుడు వివాహ వేడుకలు ఎబిఎం చర్చి నందు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు మాజీ ఎంపీపీ బొమ్మన దశరథరామిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, మాజీ జెడ్పిటిసి సంజన గౌడ్, టిడిపి మండల అధ్యక్షులు బలరాం గౌడ్, టిడిపి యూత్ నాయకులు రమాకాంతరెడ్డి, టిడిపి తెలుగు యువత నాయకులు గుండ్రాతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు



**నంద్యాల ప్రతినిధి మే 30 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రెన్యువల్ చేసిన అక్రిడేషన్ కాల పరిమితి మే 31వ తేదీ నాటికి ముగుస్తున్న నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగస్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559